www.prajadarbar.net

31 YEARS ANNIVERSARY

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 363 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Thursday, April, 16, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# నా కారునే తనిఖీ చేస్తారా..?



- తన కారును కేంద్ర బలగాలు తనిఖీ చేసేందుకు ప్రయత్నించాయని మమత ఆరోపణ
- టీఎంసీ నేతల వాహనాలనే ఎందుకు తనిఖీ చేస్తున్నారని ఎన్నికల సంఘంపై ఆగ్రహం
- ప్రధాని, హోంమంత్రి కార్లను కూడా తనిఖీ చేస్తారా అని సూటి ప్రశ్న
- కేంద్ర మంత్రులు డబ్బులు పంచుతున్నారని, ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కేంద్ర బలగాల వాహనాల్లో డబ్బు వస్తోందని సంచలన వ్యాఖ్యలు..

**కోల్‌కతా,ఏప్రిల్,15:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కేంద్ర బలగాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం కోల్‌కతా విమానాశ్రయానికి వెళుతుండగా, తన కారును తనిఖీ చేసేందుకు కేంద్ర బలగాలు ప్రయత్నించాయని ఆమె ఆరోపిం చారు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాలోని ఇస్లాంపూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మమత ఈ విషయంపై మాట్లాడారు. "ఈరోజు డండం విమానాశ్రయంలో నాకారును తనిఖీ చేయడానికి కేంద్ర బలగా లు వచ్చాయి. నేను తనిఖీ చేసుకోమని చెప్పాను. కానీ వారు భయంతో పారిపోయారు. నా కారును తనిఖీ చేస్తే నాకు సంతోషమే. నేను దొంగను కాదు, దోపిడీదారును కాదు. ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కూడా జీతంగా తీసుకోను" అని ఆమె అన్నారు. అంతేకాకుండా, "టీఎంసీ నేతల కార్లనే ఎందుకు తనిఖీ చేస్తున్నారు? ప్రధాని, హోంమంత్రి, బీజేపీ నేతల వాహనాలను ఎందుకు తనిఖీ చేయరు? ఈ ఎన్నికలు ఎందుకు ఇలా జరుగుతున్నాయి?" అని ఆమె ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. తృణమూల్ కాంగ్రెస్ నేతలు, వారి కుటుంబ సభ్యుల వాహనాలను తనిఖీ చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని టీఎంసీ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటన జరగడం గమనార్హం. పార్టీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ, ఆయన భార్య వాహనాలను కూడా తనిఖీ చేయాలని ఆదేశాల్లో ఉన్నట్లు టీఎంసీ మంగళవారం ఆరోపించింది.

ఈ సందర్భంగా మమత మరిన్ని సంచలన ఆరోపణలు చేశారు."కేంద్ర మంత్రులు డబ్బులు తీసుకొస్తున్నారు. కేంద్ర బలగాల వాహనాల్లో ఏం వస్తుందో నాకు తెలుసు" అని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కేంద్ర ఆర్థిక మంత్రి కార్డులు పంచుతూ ఆర్థిక హామీలు ఇస్తున్నారని, ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేనని ఆమె విమర్శించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు.

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్..!

## భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!

## భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర



**జమ్మూ కశ్మీర్:** జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ), అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి,చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు. గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది.

### అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

# బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక...

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్,15:** నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు.

కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆహామీని నెరవేర్చలేదని అన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు..

# కేసీఆర్ సంపూర్ణ మద్దతు..



## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం ఇదీ

## డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి

**హైదరాబాద్,ఏప్రిల్,15:** భారత ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపె ట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజ నబిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లి లోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకు లు కేటీఆర్, హరీశ్ రా వులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా దేశ,రాష్ట్ర రాజకీయాలపై వా రిమధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ ను ంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతు ందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెం బ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు.




# ఉదయనిధి స్టాలిన్ ఆస్తులపై ఐటీ విచారణ..

**చెన్నై,ఏప్రిల్,15:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ డీఎంకే కీలక నే త,మంత్రి ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లోని ఆస్తుల వివరా ల్లో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయన్న ఆరోపణలపై ప్రాథమిక విచారణ జరపాలని ఆదాయపు పన్ను (ఐటీ) శాఖను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈనెల 23న పోలింగ్ జరగనున్నందున, ఓటర్లకు అభ్య ర్థుల ఆర్థిక విషయాలపై కచ్చితమైన సమాచారం తెలుసుకునే హక్కు ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఏప్రిల్ 20వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఐటీ శాఖ డైరెక్టర్ జనరల్‌కు గడువు విధించింది. ఉదయనిధి స్టాలిన్ పోటీ చేస్తున్న చేపాక్–తిరువల్లికేణి నియోజకవర్గానికి చెందిన ఆర్. కుమార్వేల్ అనే వ్యక్తి ఈ పిల్ దాఖలు చేశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల అఫిడవిట్‌తో పోలిస్తే, ప్రస్తుత ఎన్నికల కోసం సమర్పిం చిన అఫిడవిట్‌లో అనేక తేడాలు ఉన్నాయని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది వి.రాఘవాచారి కోర్టుకు వివరించారు. గతంలో ప్రకటించిన కొన్ని ఆస్తులు తాజా అఫిడవిట్‌లో కనిపించకపోవడం, అప్పుల లెక్కల్లో మార్పులు, ఆర్థిక లావాదేవీల వివరాల్లో పొంతన లేకపోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు.

# అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత

## భారతీయ అత్తింటి వారిపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రశంసలు




**న్యూఢిల్లీ,ఏప్రిల్,15:** అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారతీయ అత్తింటి కుటుంబంపై ప్రశంసల వర్షం కురిపించారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అమెరికాను సుసంపన్నం చేయడంలో వలసదారులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. ముఖ్యంగా భారత్ నుండి వచ్చి ఇక్కడి పౌరసత్వం పొందిన తన మామగారు, అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్య తనిచ్చారని, ఆయనను చూసి తాను గర్విస్తున్నానని పేర్కొన్నారు. వలసదారులు ఈ దేశానికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూనే, ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠినమైన నియంత్రణ ఉండాలనే అభిప్రాయాన్ని ఆయన సమర్థించారు.

ఈ సంద ర్భంగా హెచ్–1బీ వీసా వ్యవస్థలో జరుగుతున్న మోసాల గురించి వాన్స్ ప్రస్తావించారు. గ్రీన్‌కార్డుల కోసం భారత సంతతి వ్యక్తులు ఎదురుచూస్తున్న సుదీర్ఘ నిరీక్షణపై స్పందిస్తూ... అమెరికా పౌరసత్వం అంటే దేశ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమేనని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ భార్య ఉషా చిలుకూరి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన తెలుగు కుటుంబానికి చెందినవారన్న సంగతి తెలిసిందే. ఆమె తల్లిదండ్రులు 1980ల్లోనే అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. మరోవైపు, ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల పరి ష్కారంపై కూడా వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయింది

## ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని జీవన్ రెడ్డి విమర్శ...



**హైదరాబాద్,ఏప్రిల్,15:** రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయి ందనిమాజీ మంత్రి జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రస్తుతంకాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ,ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడంలేదని ఆరోపిం చారు. కాంగ్రెస్‌పార్టీని రేవంత్ రెడ్డి ఖతం చేస్తున్నాడని అన్నారు. కేసీఆర్ తన వయసును గౌరవించి 'అన్న' అని పిలుస్తారని తెలిపారు. కేసీఆర్‌కు ప్రజలంటే గౌరవం ఉందని, ఆయన రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడంపై స్పందిస్తూ, ఆఖరి వరకుప్రజల కోసమే పోరాడతానని స్పష్టంచేశారు. సాధారణంగా పార్టీ సూచనలను బట్టి ప్రభుత్వం నడుస్తుందని, కానీ రేవంత్ రెడ్డి పాలనలో ప్రభుత్వం సూచన మేరకు పార్టీ నడుస్తుందని విమర్శించారు.



# గురుగ్రామ్ భూ వ్యవహారంలో సోనియా అల్లుడికి నోటీసులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్,15:** ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టులో ఎ దురుదెబ్బ తగిలింది. గుర్గావ్‌లోని షికోపూర్ భూ ఒప్పం దానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనకు, మరో ఎనిమిది మందికి ప్రత్యేక కోర్టు బుధవారం సమన్లు జారీ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ ఫిర్యాదును (ఛార్జ్‌షీట్) పరిగణనలోకి తీసుకున్న రౌస్ అవెన్యూ కోర్టు, మే 16న తమ ముందు హాజరుకావాలని నిందితులం దరినీ ఆదేశించింది. 2008 నాటి ఈ భూ ఒప్పందం కేసులో మనీలాం డరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కిందఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 4న ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు, ఛార్జ్‌షీట్‌ను వి చారణకు స్వీకరించాలా వద్దా అనే అంశంపై తీర్పును రిజర్వ్‌చేసింది. తాజాగా ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకు ంటూ నిందితులకు సమన్లు జారీ చేసింది. తనపై ఎలాంటి మనీలాండరింగ్ కేసు నమోదు కాలేదని, ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవద్దని వాద్రా తరఫు న్యాయవాది గతంలో వాదించారు.

## ట్రాక్టర్ ఢీకొని బాలుడికి గాయాలు



అయిజ ఏప్రిల్ 15,( ప్రజాదర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని పాత బస్టాండ్ – ఎక్లాస్పురం రోడ్డు మార్గంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్ సమీపంలోని సిసి రోడ్డుపై ఈ ఘటన జరిగింది.సుమారు 11సంవత్సరాల వయస్సు కలిగిన లక్ష్మీన రసింహ తండ్రి వెంకట్ రాములు 6వ తరగతి చదువుతున్న బాలుడు తన సైకిల్‌పై రోడ్డుపై వెళ్తుండగా, ఎక్లాస్పురం వైపు నుండి వచ్చిన ఒక ట్రాక్టర్ అకస్మాత్తుగా బాలుడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు కింద పడిపోవడంతో శరీరానికి స్వల్ప గాయాలయ్యాయి. వైద్యం కోసం కర్నూలుకు తరలించడం జరిగింది, ఆ ఘటన స్థలానికి అయిజ ఎస్సై శ్రీనివాసరావు చేరుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు,ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాతర్లపాడులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రశీ ప్రారంభించిన సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మీఅచ్చయ్య



చింతకాని ప్రజా దర్బార్ ఏప్రిల్ 15...(ప్రతినిధి) చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ ఓబీనబోయిన లక్ష్మీ బుధవారం ప్రారంభిశీచారు. సర్పంచ్ మాట్లాడుతూ పాతర్లపాడు గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమని ఈ అవకాశాన్ని రైతులు అందరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, డైరెక్టర్ బందేల నాగార్జున, గ్రామ ఉప సర్పంచ్ దారెల్లి సురేష్, సొసైటీ మాజీ ఛైర్మెన్లు బొర్రా ప్రసాద్ , నల్లమోతు శేషగిరిరావు, సొసైటీ యాలమూడి శ్రీనివాసరావు, సిబ్బంది పడిశాల కెనడీ, గ్రామ రైతులు, వార్డ్ మెంబెర్స్, పాల్గొన్నారు.


## సీఎం సహాయ నిధి 60,000 రూపాయలచెక్కును లబ్ధిదా రులకు అందజేసిన ఎమ్మెల్యే.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్ ): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ 21వ వార్డ్ చెందిన జి అనం తలక్ష్మి భర్త జి. నాగేందర్ చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి వారి చేతుల మీదుగా సీఎం సహాయనిధి క్రింద 60,000/- రూపాయల చెక్కును వారి అంద జేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నాయకులు రామాంజనేయులు, లక్ష్మన్న, దౌలన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


అశ్వాపురం, ప్రజాదర్బార్, ఏప్రిల్ 15. మండలపరిధిలోని గొల్లగూడెం గ్రామంలో సుమారు ఇరవైలక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల అభివృద్ధి, పోషణ, విద్యకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంక్షేమం కోసం ఆధునిక సదుపాయాలతో నూతనఅంగన్వాడీ కేంద్రాలను నిర్మిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని తెలిపారు. కొత్తగా నిర్మించిన ఈ కేంద్రం ద్వారా గ్రామంలోని పిల్లలకు మెరుగైన సేవలు అందనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తహశీల్దార్, ఎంపీడీవో,సీడీపీఓ, హౌసింగ్ ఏఈ, ఎమ్ఈఓ, పంచాయతీ రాజ్ డిఈ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి,ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలో ఘనంగా "చైల్డ్ సేఫ్టీ డే" ఆక్టివిటీస్

### - ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్

మరిపెడ ప్రజాదర్బార్ ఏప్రిల్ 15 :- మరిపెడ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఈనెల 13 నుండి 18 వరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు జరగుతున్న కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆదేశానుసారం బుధవారం పాఠశాలలో చైల్డ్ సేఫ్టీ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు రహదారి భద్రత పట్ల అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో మానవహారం నిర్వహించి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, స్కిట్, మొదలగు పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ అరికట్టడం, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం, కారు ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం, రోడ్డు క్రాసింగ్ రూల్స్ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ ని ఫాలో కావడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, డ్రంక్ అండ్ డ్రైవ్ మానుకోవడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం, గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసుకోవడం, విద్యార్థులను



రోడ్ సేఫ్ ఎడ్యుకేషన్ అంబాసిడర్స్ గా నియమించుకోవడం పట్ల అవగాహన కల్పించడం జరిగిందని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, సుధా, మంజుశ్రీ, భువనేశ్వరి, శంకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తలకు హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు మార్గం: అయిజ ఎస్సై కిరణ్



అయిజ ఏప్రిల్ 15,(ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అయిజ పట్టణ కేంద్రంలో బుధవారం పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజులలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ తన సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనదారుల పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ మాట్లాడుతూ.. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనలను నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు పొల్యూషన్ సర్టిఫికేట్ మరియు ఇతర వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని స్పష్టం చేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని,ద్విచక్ర వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ మంది ప్రయాణిస్తే (ట్రిపుల్ రైడింగ్) కఠిన చర్యలు తీసుకుంటామని,18 ఏళ్లు నిండిన యువత ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని.నిబంధనలు అతిక్రమించిన వారికి భారీ జరిమానాలు విధించడం జరుగుతుంది.ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ అధికారులు శ్రీనివాసులు, రవి, గోవిందు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.జిల్లాలోని దేవరుప్పుల మండల కేంద్రంలో అలాగే కొడకండ్ల మండల కేంద్ర పరిధిలో,అదే విధంగా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణాల్లో నాణ్యత,పురోగతి,సౌకర్యాల అమలు వంటి అంశాలను సవివరంగా తనిఖీ చేశారు.ప్రతి ఇల్లు వద్ద గదుల నిర్మాణం,ప్లాస్టరింగ్ పనులు, తలుపులు,కిటికీల అమరిక, విద్యుత్,తదితరాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న విధంగా ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.అలాగే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి,ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారికి ఎదురవుతున్న



సమస్యలు, అవసరాల గురించి ఆరా తీశారు.ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.అదే విధంగా కొడకండ్ల మండలంలోని మొండ్రాయి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువలు నిరంతరం శుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, చెత్తతో కాలువలు మూసుకుపోకుండా జాగ్రత్త పడాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ పరిశీలనలో గృహ నిర్మాణ పీడీ మాత్రు నాయక్,ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత - ఎస్పీ శరత్ చంద్ర



నల్లగొండ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత ప్రత్యేక కార్యక్రమం 3వ రోజుగా పిల్లల రోడ్డు భద్రత దినోత్సవం సందర్భంగా నల్లగొండ పట్టణంలోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను వివరించారు.చిన్న వయస్సులోనే రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అనే విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.హెల్మెట్ వినియోగం లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలలో నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు హెల్మెట్ కొనివ్వమని లేఖలు రాయడం ద్వారా కుటుంబ స్థాయిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించవచ్చని అన్నారు.విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశం ఇచ్చే విధంగా మునుగోడు క్రాస్ రోడ్డులో హ్యూమన్ చైన్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాలనే లక్ష్యాన్ని వెల్లడించారు.రోడ్డు భద్రత నియమాలను పైన తల్లితండ్రులకు హెల్మెట్ పైన అవగాహన కల్పిస్తూ లేఖలు రాసిన విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 1టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,ఎస్. ఐ లు గోపాల్ రావు, సతీష్,పోలీస్ అధికారులు,స్కూల్ ప్రిన్సిపాల్ బాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమం ఎక్కడ ఉంటే ప్రజానాట్యమండలి అక్కడే ఉంది

మద్దూర్ మండల్ ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ మద్దూరు, మండలం భీంపూర్ 11వ వార్డు నుండి బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో 15,16,17, తేదీన రాష్ట్ర మహాసభల ప్రజా నాట్యమండలి రాష్ట్ర మహాసభలు జానపద ఉత్సవాలు జయప్రదం చేయాలని బయలుదేరారు ప్రజానాట్యమండలి ఒక సుదీర్ఘ సంస్కృతిక ప్రయాణం యుద్ధల మంటల్లో ప్రపంచం కాలిపోతున్న రోజుల్లో శాంతి అనే మాటను పాటగా మార్చిన సాంస్కృతిక చైతన్యమే ప్రజానాట్యమండలి జానపద కళ ఊపిరిని నిలిపి వీధినే వేదికగా చేసి జన జీవితాన్నే కథగా చెప్పిన కళ ఉద్యమం ఇది తెలంగాణ రైతంగా సయుధ పోరాటంలో ప్రజా నాట్యమండలి పాట ఆయుధమైంది నాటకం ప్రతిఘటనైంది అక్షరాస్యత ఉద్యమం నుంచి సామాజిక న్యాయ సాధన వరకూ స్త్రీ సాధికారత నుంచి బతుకమ్మలో దాగిన జీవన తత్వం వరకూ ప్రజా ఉద్యమం ఎక్కడ ఉంటే ప్రజానాట్యమండలి అక్కడే ఉ



ంది కేవలం పాటగా ఆటగా మాత్రమే కాదు మన అందరిదీ ప్రజల కళను నిలబెట్టాలంటే ప్రజల చేతులే కావాలి మహాసభలనూ సంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయండి, కార్యక్రమంలో,కార్యదర్శి హన్మంతు అధ్యక్షులు,హన్మంతు భీంపూర్,

## ఎమ్మెల్యే సహకారంతో వీధిలైట్లు మంజూరు



మునుగోడు ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్)ఇప్పర్తి గ్రామపంచాయతీ కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 29 వీధిలైట్లను బుధవారం గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు బిగించారు. ఈ కార్యక్రమంలో ఇప్పర్తి గ్రామ సర్పంచ్ చీమల రాజు యాదవ్, కాంగ్రేస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, మండల నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ వార్డుమెంబెర్స్ జిల్లా స్వామి , పుల్కారం కిరణ్ , బొజ్జ మారయ్య ,గ్రామపంచాయతీ సిబ్బంది యర్రగొని లింగయ్య, పుల్కరం సైదులు, చీమల లింగయ్య, దోటి వెంకన్న, బూడిద వెంకన్న, హేచు మల్లయ్య, దేవర సైదులు, పుల్కారం బాలకృష్ణ, దేవర అనిల్, ఆడెపు వెంకటేష్,చీమల వెంకటేష్,కొత్త శంకర్, ఆవుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నరు.

## పోషణ లోపాన్ని నివారించేందుకు కృషి చేయాలి



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 15, ప్రజాదర్బార్: చిన్నారులు పోషణ లోపాన్ని నివారించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ రాజేశ్వరి అన్నారు. బుధవారం మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టిక లోపాలు ఉన్న చిన్నారులను గుర్తించి వారి ఎదుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. ఎత్తు, వయస్సు,బరువు, కలిగి ఉండేలా ప్రత్యేకంగా పరిశీలించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు అంగన్ వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జల జీవన్, ఉప సర్పంచ్ గోల్ల రమ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, అంగన్ వాడీ టీచర్ పుష్పలత,ఐకేపీ విఓఎ భూమయ్య, ఆశ వర్కర్ మౌనిక, నాయకులు భాస్కర్ రెడ్డి,సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి అద్దాల పంపిణీ



మునుగోడు ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్)ఇప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలోని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న ప్రజలకు బుధవారం ఉచిత కంటి అద్దాల ను ఇప్పర్తి గ్రామ సర్పంచ్ చీమల రాజు యాదవ్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, మండల నాయకులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమం లో ఆశ వర్కర్ వరజాల కమలమ్మ, వార్డుమెంబెర్ బొజ్జ మారయ్య, హేచు మల్లయ్య, బొజ్జ అడివైయ్య, ఆవుల బంగారి,కొత్త శంకర్, పుల్కారం మల్లయ్య, దేవర సైదులు, బోడిగా అండాలు పాల్గొన్నారు..

## జగిత్యాల పట్టణ వాసవి సేవా సమితి నూతన కమిటీ నియామకం

జగిత్యాల, ఏప్రిల్15, (ప్రజాదర్బార్)జగిత్యాల పట్టణంలో వాసవి సేవ సమితి సభ్యులు నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సేవ సమితిలో అధ్యక్షులు గా యంసాని శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి గా గుండ నరేష్,కోశాధికారిగా గంప రాజేష్,ఉపాద్యక్షులు గా జిల్లా ప్రకాష్ ఆర్గనేజింగ్ సెక్రెటరీ గా పల్లెర్ల లవకుమార్ ముఖ్య సలహాదారు లుగా దోంతుల రాములు,వెలిశాల భద్రయ్య,నాగమల్ల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు యంసాని శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్




మిర్యాలగూడ,ఏప్రిల్15(ప్రజాదర్బార్)కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన మహిళా రిజర్వేషన్లు లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశం ఏర్పాటు చేసిన బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మహిళలకు చట్టసభలో 33% రిజర్వేషన్స్ కల్పించే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం కానీ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్స్ చట్టసభలలో లేకపోవడం వలన బీసీలు జనాభాకు తగ్గట్లుగా చట్టసభలలో లేకుండా పోతున్నారు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లులో అయినా బీసీలకు సబ్. కోటా కల్పిస్తే ఎంతోమంది బీసీలు చట్టసభలలో అడుగుపెట్టే అవకాశం ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల సానుకూలంగా ఆలోచన చేసి 33% మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు దేశంలో, మరియు రాష్ట్రాలలో ప్రతి నియోజకవర్గాల లో బీసీ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇప్పటికీ దక్కకపోవడం బాధాకరం జనాభాలో సగభాగం లేనివారు దేశ రాజకీయాలను మరియు రాష్ట్ర రాజకీయాలను శాసిస్తూ బలహీన వర్గం వాళ్ళని ఉక్కుపాదంతో తొక్కుతున్న సందర్భం .రాష్ట్రాలలో ఏక్కడ చూసిన అగ్రవర్ణాలు బీసీలపై అనేక దాడులు చేస్తున్న కూడా రాజకీయ నాయకుల అండదండలతో నేటికీ ఆ అగ్రవర్ణాలకు పూర్తిస్థాయిలో శిక్షపడ్డ సందర్భాలు చాలా తక్కువ. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పూర్తిస్థాయిలో గడిచిపోయినప్పటికీ కూడా బలహీన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వాలు నేటికీ వెనుకబడే ఉన్నాయి బీసీలను ఓటు పరంగా వాడుకుంటున్నారు తప్ప రాజ్యాంగం ప్రకారం దక్కవలసినటువంటి ఏ.హక్కును కూడా బీసీలకు దక్కకుండా అగ్రవర్ణ ప్రభుత్వాలు అడ్డుపడుతూ రాక్షస ఆనందం పొందుతున్నారు బీసీలు ఎన్ని రోజులైనా మీకు బానిసలు గానే బతకాల మాకు రాజ్యాంగం ప్రకా రం దక్కే హక్కులు మాకు కల్పించరా . ఇది ఎక్కడి న్యాయం సమాజంలో ప్రతి ఒక్కరికి సరైన గౌరవం ఇవ్వలేని ప్రభుత్వాలు ఉ ంటే ఏంటి, లేకుంటే ఏంటి పేదవాడికి న్యాయం చేయలేని ప్రభుత్వం అగ్రవర్ణ పెత్తందారులు చేతిలో బందీగా మారింది అగ్రవర్ణాలకు ఒక న్యాయం బీసీలకు ఒక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు ఈరోజు దేశ జనాభాలో కానీ రాష్ట్ర జనాభాలో గాని అత్యధికంగా ఉన్నది బీసీలు కాబట్టి కేంద్ర ప్రభుత్వం బీసీలకు దక్కవలసినటువంటి రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలి లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు .. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేవెల్లి గంగాధర్ బీసీ యువజన సంఘం పట్టణ. కన్వీనర్ ఉపేందర్, బి సుభజన సంఘం పట్టణ నాయకులు రమేష్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం...

## - అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం-

## బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి



సుల్తానాబాద్, ఏప్రిల్ -15(ప్రజా ధర్బార్) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వారోత్సవాల సందర్భంగా సుల్తానాబాద్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ సమన్వయంతో మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్మికుల పాదాలు కడిగి వారికి గౌరవం తెలియజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి సేవలను గుర్తించి అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్కరించడం ద్వారా సమాజానికి మంచి సందేశం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, మన్ కీ బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ కునారపు రేణుక దేవి,పుచ్చకాయల హనుమంతరెడ్డి, ఎనగందుల ఎల్లయ్య, కోట నాగేశ్వర్, లంక శంకర్, బండారి లత, మల్క భాగ్యలక్ష్మి, ఎర్రం సంతోష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, ఆగండ్ల గట్టయ్య, మాటూరి వెంకటస్వామి, గోస్కుల రవి, శాలిగంటి కొమురయ్య, దాసరి చందు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మంకెన వాసు నియామకం



పాలేరు ఆర్సీ , ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ న్యూస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా మంకెన వాసు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియామక పత్రాన్ని స్వీకరించారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. పార్టీ పట్ల దీర్ఘకాలంగా కట్టుబాటుతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంకెన వాసుకు ఈ పదవి లభించడం కార్యకర్తల్లో ఆనందాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యుడు రామసహాయం రఘురామ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. నాయకులు మంకెన వాసును అభినందిస్తూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ కార్యకలాపాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలు సూచించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచడంలో మంకెన వాసు చురుకైన పాత్ర పోషిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంకెన వాసు మాట్లాడుతూ.. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి పార్టీని మరింత బలపరచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంకెన వాసుకు శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పాలేరు ఆర్సీ, ఏప్రిల్ 15 ప్రజా దర్బార్ న్యూస్ వేసవికాలంలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక శాఖ నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రూపొందించిన గోడపత్రికను కూసుమంచిలో ఘనంగా ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో, మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారులు మాట్లాడుతూ... వేసవికాలంలో నిర్లక్ష్యం కారణంగా అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి నివారణకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు భద్రతపై సూచనలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ నాయకులు బజ్జూరి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, అగ్నిమాపక శాఖ అధికారులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటించండి - ప్రమాద రహితంగా జీవించండి

## మండల అభివృద్ధి అధికారి.

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్ ) ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో ఎర్రగుంట గ్రామం లో ప్రధాన కూడలిలో మనవహారం, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ, నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండల విద్యాశాధికారి ఉండేటి ఆనంద కుమార్ అధ్యక్షతన ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కావూరి మహాలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ విజయ సింహ రెడ్డి, పెద్దిరె డ్డిగూడెం గ్రామ సర్పంచ్ సున్నం నాగభూషణం అతిధిలుగా విద్యార్థులు, మండల స్థాయి అధికారులు , ప్రజా ప్రతినిధులు, గ్రామ స్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మానవ హారం నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి మహాలక్ష్మి మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలను నడపడానికి అనుమతించ వద్దని తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహ రెడ్డి రోడ్డు భద్రత నియ మాలను వివరించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారి కూడాలి వద్ద సమావేశామైన అందరితో రోడ్డు భద్రత ప్రతజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల అధికారులు, అన్నపురెడ్డిపల్లి రెవెన్యూ, ఇన్స్పెక్టర్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు వేముల రమణ, బసవయ్య,




పాల్గొన్నారు. ఎర్రగుంట ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వ, లేఖ రచన పోటీలను నిరాహించారు. ప్రధమ, ద్వితీయ బహుమతులను సబ్ ఇన్స్పెక్టర్ ప్రధానం చేశారు. ఎర్రగుంట ప్రధాన కూడలి లో ఎర్రగుంట వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎర్రగుంట ప్రాధమిక పాఠశాల ఉపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, ప్రయాణదారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో రోడ్డు భద్రత పై అరైవ్-అలైవ్ అవగాహన కార్యక్రమం






జగిత్యాల,ఏప్రిల్ 15,(ప్రజాధర్బార్)జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐ సుప్రియ, ఎంవీఐ ప్రమీల, ఐఆర్డీఏ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వారు తమ ప్రసంగంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, రోడ్డు భద్రతా చర్యలు,బాధ్యతాయుత ప్రవర్తన గురించి వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారుల భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేసి, వాహనదారులు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలనే సందేశాన్ని అందించారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు మరియు రోడ్డు భద్రతపై అవగాహనను అభివృద్ధి చేయడానికి వ్యాస రచన (ఎస్సయ్ రైటింగ్ ) పోటీలు నిర్వహించారు . విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రతపై మంచి అవగాహన పొందడంతో పాటు, బాధ్యతాయుత పౌరులుగా మారేందుకు ప్రేరణ పొందారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రత, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా లేఖా రచన కార్యక్రమం కూడా నిర్వహించారు .--ఈ లేఖల్లో విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలి. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్/సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. మితమైన వేగంతోనే వాహనం నడపాలి. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం కోసం అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలి. గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించే చర్యలు తీసుకోవాలి. అనే ముఖ్యమైన సూచనలను తమ తల్లిదండ్రులకు లేఖ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులలో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -వైద్యులు, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో భర్తీ చేయాలి-ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యల పరిష్కారానికి కృషి-గద్వాల జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్, ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్ ): గద్వాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చేందుకు కమిటీ సభ్యులు, వైద్యాధికారులు కలిసికట్టు గా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలు పునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన గద్వాల ప్రభుత్వ జనర ల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యు లు, ఇతర సిబ్బందిని నిబంధనల ప్రకా రం నియమించేందుకు ముంబ్ దుకెళ్లాలన్నారు. ఆసుపత్రిలో ఆయా విభాగాల వారీగా అవసరమైన పరికరాలు, ఇతర వసతుల కల్పనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆసుపత్రి నిధులను ప్రాధాన్య క్రమంలో వినియోగించాలని సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కిం గ్ సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకో వాలన్నారు. మెప్మా కు సంబం ధించిన అర్బన్ సెల్టర్ హోమ్ నిర్మాణానికి గతంలోనే రూ. కోటికి పైగా నిధులు మంజూరు కావడం తో తగిన స్థలంలో నిర్మించా లన్నా రు. సదరన్ సర్టిఫికెట్స్ క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు ఇబ్బంది లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాల న్నారు. గాంధీ చౌక్ లోని పాత జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో పలు గదులు ఖాళీగా ఉండడంతో అక్కడికి ఆయుష్ ఆసుపత్రిని తరలిం చేందుకు ఆలోచిం చాలన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల నుంచి ఇప్పటికి చాలా మంది రోగులు మెరుగైన వైద్య సేవల కోసం కర్నూల్ వెళ్లాల్సి వస్తోందని, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలందిం చాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో అన్ని శస్త్ర చికిత్సలు చేసేందుకు అవసరమైన వైద్యులు, యంత్ర పరికరాలను అందుబాటులో ఉంచాల్సి ఉందన్నారు. గర్భిణీలు ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే సిజేరియన్లు ఎక్కువగా చేస్తున్నారని, రూ. 30 వేలకు పైగా బిల్లులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు అధికంగా చేయాలన్నారు. గద్వాల జనరల్ ఆస్పత్రిలో జనరేటర్ల నిర్వహణకు అవసరమైన నిధులను కేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల స్థానాలతో పాటు, ఇతర వైద్య సిబ్బందినీ పూర్తి స్థాయిలో నియమించేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరపున రోగులకు మంచి వైద్య సదుపాయాలు కల్పించినప్పుడే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలుగుతుందని, ఆ దిశగా సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాల్సి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి, ఆసుపత్రి పర్యవేక్షకులు ఇందిర, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వర రావు, టీజీఎంఎస్ఐడిసి డిఈ శ్రీనివాసులు, ఏఈ రహీం, కమిటీ సభ్యులు శ్రీధర్ గౌడ్, ఇతర వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు నోటిఫికేషన్ జారీ




జిన్నారం, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్): జిన్నారం పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల నియామకానికి సంబంధించి ప్రత్యేక నోటిఫికేషన్ ను జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి బుధవారం జారీ చేశారు. మున్సిపల్ చట్టం మరియు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కో-ఆప్షన్ అభ్యర్థులు జిన్నారం మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు అయి ఉండాలి,21 సంవత్సరాల పైబడిన వారై ఉండాలి. అలాగే, మున్సిపాలిటీలో గాని, గ్రామపంచాయతీలో గానీ ఏదైనా పదవీకాలం ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన అనుభవం ఉండాలి. అభ్యర్థులు సంబంధిత కుల,నివాస ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.ఆసక్తి,అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన పత్రాలతో కలిసి నిర్ణీత గడువు లోపు సమర్పించాలని ఆయన సూచించారు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా ఏప్రిల్ 21, 2026 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు.అర్హత గల అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవచ్చని, ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబోమని అధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు.

## కొత్త ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాలపై దృష్టి పెట్టాలి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ మూర్తి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్).నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో నూతన ఆర్థిక సంవత్సర వేడుకలు 2026-27 జరిపి కొత్త లక్ష్యాలపై దృష్టి సారించాలని బ్రాంచ్ మేనేజర్ మూర్తి దిశానిర్దేశం చేశారు.నూతన ఆర్థిక సంవత్సరాన్ని 2026-27 పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ పట్టణంలోని కార్యాలయంలో బుధవారం ఘనంగాపూజాకా ర్యక్రమాలునిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఏజెంట్ అధిక సంఖ్యలో పాలసీలు చేసి వ్యాపారాన్ని వృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ ఓ బీసన్న, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు. రమణ రావు , చెన్నయ్య, భాస్కర్ గౌడ్, అసిస్టెంట్ కృష్ణయ్య, ఆఫీసు సబ్ స్టాఫ్ నాగార్జున, రఖీబ్, ఏజెంట్స్ వెంకటస్వామి, సుఖజీవన్ రెడ్డి,శ్రీనివాసులు ,వీరాచారి, బాల్ రెడ్డి,సిబ్బంది,ఏజెంట్లు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 15, ప్రజా దర్బార్: అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. బుధవారం మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు గంగి రమేష్,సర్పంచ్ లు గోట్టం అనసూయ నర్సింలు,బోయిని హరికుమార్,గజ్జల జీవన్, గోరుగంటి సాయి కిరణ్,సుమయ బేగంతదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన ఖరపత్రం విడుదల

జిన్నారం, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్); మున్సిపల్ కేంద్రమైన జిన్నారంలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళన మహాసభకు సంబంధించిన ఆహ్వాన ఖరపత్రాన్ని బుధవారం సాయంత్రం స్థానిక వివేకానంద పాఠశాలలో ఘనంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం కమిటీ గౌరవ అధ్యక్షులు జహంగీర్ రెడ్డి, అధ్యక్షులు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఉన్న హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు జిన్నారం పరిధిలోని ఎస్ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్న గోపూజ, శాంతి హోమం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖుల ప్రవచనాలు వంటి విశేష కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఖరపత్రం విడుదల కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -15, ప్రజాదర్బార్ ప్రతినిధి :ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బీపీసీలో కీర్తన 436/440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో బీ మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో ఎల్ శృతికి490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కేజీబీవీలో జీ శ్యామల ఎంపీసీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం:సిపిఐ

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)భారతదేశం లోనియోజకవర్గం పునర్విభజనలోభాగంగా తెలంగాణలతోపాటు దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ సవితి తల్లి ప్రేమను కనబరుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ ఎండి ఫయాజ్ తీవ్రంగా విమర్శించారు సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశాన్ని నడపడానికి మాత్రం దక్షిణాది రాష్ట్రాల నుంచి పన్నుల ఇతర రూపాల్లో పెద్ద ఎత్తున సంపదను తీసుకెళ్తుందని కానీ నేడు నియోజకవర్గాల స్థానాలు పెంపు విషయం వచ్చినప్పుడు ఉత్తరాది రాష్ట్రాలకు పెద్దపీట చేయడానికి కుట్రలు పన్నుతుందన్నారు 1970 దశకంలో తర్వాత వచ్చిన కేంద్ర నిబంధనలు కుటుంబా నియంత్రణ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలైన ప్రస్తుతం ఉన్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు కర్ణాటక కేరళ పోండిచ్చేరి ఈ రాష్ట్రాల ప్రజలు జనాభా నియంత్రణను పాటించి ప్రభుత్వ నిర్ణయాలను గౌరవించారు అందుకే గడిచిన కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు సంపద సృష్టించడంలో పేదరిక నిర్మూలనలో నిరక్షరాతను నిర్మూలించడంలో ఉత్తరాది రాష్ట్రాలకు అందనంత ఎత్తున దక్షిణాది రాష్ట్రాలు ఉన్నాయని ఇవేవీ పట్టని ఉత్తరాది రాష్ట్రాలు పరిపాలన దక్షత లేని రాజకీయ చదరంగంలో పావులుగా మారిన ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ బీహార్ రాజస్థాన్ లాంటి రాష్ట్రాలు విపరీతంగా జనాభాను కుటుంబ నియంత్రణ నిబంధనలు గాలికి వదిలేసి పెంచడం జరిగింది కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారం జనాభా జనాభా లెక్కల ప్రకారం గానే నియోజకవర్గాల పునర్విభజన స్థానాలు కేటాయిస్తామని విడ్డూరంగా ఉందని బాల్ నరసింహ ఫయాజ్




విమర్శించారు కనీస అఖిలపక్ష సమావేశాలు కూడా నిర్వహించకుండా ఏకపక్షంగా మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ డీలిమిటేషన్లో దక్షిణాది రాష్ట్రాలకు ఏ మాత్రం అన్యాయం జరిగిన రాజకీయాలకు అతీతంగా ఈ రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ పార్టీలు ప్రజలు మేధావులు ప్రజాసంఘాలు ఏకమై ఉత్తరాది రాష్ట్రాల కొమ్ముగాసే కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు సిపిఐ గా ఈ అంశం పైన ఇప్పటికే అనేక మార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి మా వైఖరిని తెలియజేశామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు కూడా తమ వైఖరి చెప్తున్నప్పటికీ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఇది దేశ భవిష్యత్తుకు మంచిది కాదని ఆయన హెచ్చరించారు ఉత్తరాది రాష్ట్రాల పెత్తనం దక్షిణాది రాష్ట్రాలపై ఇకపై చల్లలదని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అది మరింత పెరగకముందే కేంద్ర ప్రభుత్వం వెంటనే నియోజకవర్గ స్థానాలను సమానంగా అభివృద్ధిలో భాగమైన రాష్ట్రాలకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని లేనిపక్షంలో పెద్ద ప్రజా ఉద్యమాన్ని చవి చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు,

# మొక్కజొన్న కొనుగోలులో జాప్యం ..! రైతులను పట్టించుకోని ప్రభుత్వం

రాజోలి మండలం ఏప్రిల్ 15, ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా, రాజోలి మండల కేంద్రంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు కనికే శశికుమార్ ఆధ్వర్యంలో పంట పొలాల్లో మొక్కజొన్న పొలం దగ్గరకు వెళ్లడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రకటించి చాలా రోజులైంది. ప్రభుత్వ మాట నమ్మి రైతులంతా పంట పొలాల్లోనే అమ్మకుండా కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూస్తున్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఐజ వడ్డేపల్లి అలంపూర్ మండలాల్లో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను కొనుగోలు చేసిందని తెలిసి, రాజోలి మండలం రైతులు ఎక్కువ శాతం మొక్కజొన్న పంటలు పండించడం జరిగింది . రైతులు రాజోలి మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మార్వో కి, వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . స్థానిక ఎమ్మెల్యే విజయుడు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కేవలం ఓట్లప్పుడే వచ్చి ఓట్ల దండుకోవడమే మీకు తెలుసు. రైతులకు అవసరమయ్యే మొక్కజొన్న కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయకుంటే.. బిజెపి నాయకులు ,కార్యకర్తలు, సభ్యులు, అభిమానులు అందరము రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేపడతామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాం అని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. మార్కెట్లో ధర పూర్తిగా పడిపోయింది. దళారులు క్వింటాకు రూ. 1500 నుండి రూ. 1600 లోపే అడుగుతున్నారు. పెట్టుబడి



ఖర్చులు కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వర్షాకాలం దగ్గరపడుతుండటంతో పంట తడిసిపోతుందేమో అని రైతులు భయపడుతున్నారు. రోజురోజుకు సహనం కోల్పోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతులు ఆందోళన బాట పట్టే పరిస్థితి ఉంది. కావున, మీరు వెంటనే జోక్యం చేసుకొని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, మద్దతు ధరకు రైతుల నుండి మొక్కజొన్న కొనుగోలు చేయాలని కోరుచున్నామనీ మండల బిజెపి నాయకులు సంబంధిత ప్రజా ప్రతినిధులకు మరియు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఈసీ ఆంజనేయులు, మండల నాయకులు గోవిందరాజులు, కొంకతి రాము, సునీల్, బసోది అంజి, రైతులు: వెంకటేష్, గోవిందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ముందు ప్రైవేట్ బస్సు డ్రైవర్ల ఆందోళన..!

హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించి విధులను బహిష్కరించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు మాట్లాడుతూ ప్రైవేటు బస్సుల ఓనర్ లను జీతాలు పెంచమని సామరస్యంగా అడిగినందుకు దొడ్ల అనిల్ సోయం బాలరాజు అనే ఇద్దరు ఓనర్లు ప్రైవేట్ డ్రైవర్ల పై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఈ జీతం సరిపోదని కావున జీతం పెంచాలని అడుగుతే దాడికి దిగి గాయ పరిచారని ప్రైవేట్ డ్రైవర్ రాంప్రసాద్ వాపోయాడు. దాడి చేసిన బస్సు ఓనర్లపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రైవేటు బస్సు డ్రైవర్లకు మద్దతుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పని భారం ఎక్కువ అవుతున్నందున ప్రైవేట్ బస్సు డ్రైవర్లకు జీతాలు పెంచాలని మరియు దాడికి పాల్పడ్డ బస్సు ఓనర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ బస్సు డ్రైవర్లు వివిధ సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## ఆదిలాబాద్ కు వచ్చిన మంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఏరోడ్రంలో మంత్రికి ఇన్చార్జి కలెక్టర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు.

## మానవత్వానికి గొప్ప ఉదాహరణ చలివేంద్రాల ఏర్పాటు: ఎమ్మెల్యే




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఏప్రిల్,15,చింతల్ డివిజన్ పరిధి చంద్రానగర్ లో బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మెహ్రూన్నిసా బేగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివెంద్రాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవత్వానికి గొప్ప ఉదాహరణ చలివేంద్రాల ఏర్పాటు అని, పాదాచారుల దాహార్తిని తీర్చడంలో చలివెంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాజా సదానంద్ డేగ క్రిష్ణ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ప్రకాష్ రావు, శ్రీనివాస్ గౌడ్, నర్సింహా గౌడ్, శంకర్ గౌడ్, అల్లా భక్షు, రాజు, కొండా శ్రీను, శ్రీశైలం యాదవ్, ఖలీల్, మురళీ, ఆదినారాయణ, బస్వరాజు, ప్రకాష్ గుప్తా, అల్లావుద్దీన్, రెడ్డి పద్మ, కరుణా భాయి తదితరులు పాల్గొన్నారు,

## వరి ధాన్యం కొనుగోలు రశీదు ఇవ్వాలి



దండేపల్లి, ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించే రైతులకు రశీదు ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకుడు గాదె శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం దండేపల్లి మండల కేంద్రంలో రైతులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతుల వారి ధాన్యం విక్రయించిన తర్వాత వెంటనే రైతులకు ఎన్ని బస్తాలు, ఎన్ని క్వింటాళ్ళు అనేది కొనుగోలు దారులు రైతు సంతకం తీసుకొని రశీదు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ ఎక్కడ ఇవ్వడం లేదని,దీనితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు దేనితో సంబంధం లేకుండా విక్రయించిన ధాన్యం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సంక్షేమమే లక్ష్యం : సర్పంచ్ పంజ స్వామి.

దౌల్తాబాద్ ఏప్రిల్ 15(ప్రజా దర్బార్ ) దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామం లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవసరమైన మౌలిక సదుపాయాలను గ్రామ సర్పంచ్ పంజ స్వామి పంపిణీ చేశారు. కూలీలు సురక్షితంగా, సౌకర్యవంతంగా పనిచేయాలనే ఉద్దేశంతో వాటర్ బబుల్స్, జగ్గులు, ప్రథమ చికిత్స పెట్టెలు, ప్రతి గ్రూపుకు ఒక స్టాంప్ ప్యాడ్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం అమలులో మన గ్రామం జిల్లాలోనే మంచి గుర్తింపు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. కూలీల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి కూలీల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి కృషి వల్లే గ్రామానికి మంచి పేరు వచ్చిందని కొనియాడారు. అదే విధంగా, ఉపాధి హామీ పనుల అమలులో కీలక పాత్ర పోషించిన ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలును ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కృషి కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హంసకేతన్, ఉపాధి కూలీలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Thursday, April, 16, 2026

## జీపీఏ చేసిన భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా పట్టా



కోదాడ,ఏప్రిల్15(ప్రజాదర్బార్): కోదాడ మండలంలోని ద్వారకుంట రెవెన్యూ పరిధిలో134 వ సర్వే నెంబర్ లో 5 ఎకరాల రెండు గుంటల భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా రెవెన్యూ అధికారులు జలీల్ నాయక్ పేరు మీద మార్చారని బాధితుడు జహీర్ అహ్మద్ బుధవారం కోదాడ ఆర్డిఓ కార్యాలయం ముందు అర్థనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపాడు. తన తల్లి మహమ్మద్ ఉన్నిసా బేగం పేరు మీద ఈ భూమి ఉందని గత ఏడాది జూలైలో సేల్ కం జిపిఏ డాక్యుమెంట్ తో పాటు ఈ భూమిని నాలా కన్వర్షన్ మరియు మ్యూటిషన్ చేశారని వాపోయాడు. తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే సస్పెండ్ అయిన ధరణి ఆపరేటర్ ఈ దందాలో కీలక వ్యక్తిని ఆరోపించారు. ఇట్టి భూమిని పంచనామ సైతం ఆర్ ఐ భూమి వద్దకు వెళ్లి పక్కన రైతులతో కాకుండా వారికి అనుకూలమైన వ్యక్తుల తో సాక్షి సంతకాలు చేయించి, పంచనామా చేశారని క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా ముడుపులు తీసుకుని రిపోర్ట్ ఇచ్చారని ఆరోపించారు. తాను ఏ తప్పు చేయలేదని సేల్ కమ్ జిపిఏ ఎగ్రిమెంట్లో పూర్తి పైకం డబ్బులు ముట్టాయని ఉంది దానిని ఆధారంగా చేసుకుని నాలా కన్వర్షన్, మ్యూటీషన్ చేసి పట్టా చేశామన్నారు. ఈ ఆరోపణలపై కోర్టుకు వెళ్లి న్యాయం పొందవచ్చు అని తెలిపారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 15, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలంలోని బ్రహ్మన్ పల్లి గ్రామంలో బుధవారం ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గరబోయిన చంద్రకళ వెంకటేశ్వర్లు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గిట్టుబాటు కూలీ వచ్చే విధంగా పనులు కల్పించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున పని ప్రదేశంలో త్రాగునీటి వసతి కల్పించాలన్నారు. ఎండతో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల్ రాజ్, నాయకులు అంజయ్య, చంద్రకాంత్,సాయిలు, మచ్చేందర్, వెంకటేశం, దస్తయ్య, సంగయ్య, హన్మాండ్లు,సంగయ్య, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# రహదారి భద్రత - అందరి బాధ్యత

## ఆదిలాబాద్‌లో ఘనంగా రహదారి భద్రత అవగాహన కార్యక్రమం..

### -విద్యార్థులతో భారీ మానవహారం.. బైక్ ర్యాలీ ప్రారంభం..పట్టణంలో హెల్మెట్ ధరించి అవగాహన ర్యాలీ.. బైక్ నడిపిన మంత్రి పొన్నం ప్రభాకర్..






ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: రహదారి నిబంధనలు పాటించడం కేవలం చట్టం కోసం కాదని, అది మన ప్రాణాలకు రక్షణ కవచమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైవ్, రహదారి భద్రత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలపై సమాజంలో అవగాహనా పెంపొందించడంలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. దేశంలో సహజ మరణాల కంటే, రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న వారే ఎక్కువగా ఉండటం అత్యంత ఆవేదన కలిగించే అంశమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని మంత్రి వివరించారు. ప్రజల్లో అవగాహన కల్పించడం, రహదారుల నిర్మాణం, లోపాల సవరణ, నిబంధనల కఠినంగా అమలు చేయడం, ప్రమాదం జరిగిన వెంటనే వైద్యం అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా 25 నుంచి 40 ఏళ్ల మధ్య వయస్సు గల వారు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ ప్రయాణం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన హెచ్చరించారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. యువత వేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం ఆత్మహత్యతో సమానమని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చినప్పుడే పోలీసు, రవాణా శాఖల కృషి ఫలిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు స్టేడియం మైదానంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి లి'హెల్మెట్ - సేవ్ లైవ్స్' (ఎవశ్రీ-ఎవ్ - ఞుజవ ఞాఱజవం)లి ఆకారంలో భారీ మానవహారాన్ని నిర్వహించారు. విద్యార్థులు రహదారి భద్రతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం యువతకు లెర్నింగ్ లైసెన్స్‌లను, డ్రైవర్లకు ఉచితంగా కళ్లద్దాలను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని మంత్రి ప్రారంభించడమే కాకుండా, స్వయంగా పాల్గొని ఉత్సాహపరిచారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని వాహనదారులకు హెల్మెట్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, ఆర్టీసీ



ఎండీ నాగిరెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, జిల్లా ఇంచార్జి కలెక్టర్ యువరాజు మర్మాట్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పి. రవీందర్ కుమార్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కె. హరీంద్ర కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## రెబెలియన్ క్రికెట్ క్లబ్ 250 మ్యాచ్‌ల మైలురాయి



హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్) : హైదరాబాద్‌లో వేగంగా ఎదుగుతున్న క్రికెట్ క్లబ్‌లలో ఒకటైన రెబెలియన్ క్రికెట్ క్లబ్, కొంపల్లిలోని ఎన్‌బి క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన వేడుకలో 250 మ్యాచ్‌లు పూర్తి చేసిన ముఖ్యమైన మైలురాయిని సాధించినట్లు క్లబ్ ప్రతినిధులు తపన్, శ్రీనివాస్, సిబో మరియు ఈశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 2019లో స్థాపించబడిన రెబెలియన్ క్రికెట్ క్లబ్, హైదరాబాద్ పోటీ క్రికెట్ సర్క్యూట్‌లో అతి తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసిందన్నారు. అతి తక్కువ కాలంలోనే, ఈ క్లబ్ 126 మ్యాచ్ విజయాలను నమోదు చేయడంతో పాటు 46 టోర్నమెంట్లలో చురుకుగా పాల్గొందని చెప్పారు. నిలకడైన ప్రదర్శన, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ, ఈ జట్టు 27 ఫైనల్స్‌కు చేరుకుని, 18 టోర్నమెంట్ టైటిళ్లను కైవసం చేసుకుందని అన్నారు. ఎన్.బీ కార్పొరేట్ లీగ్ నిర్వాహకుడైన భరత్‌కు, జట్టు స్పాన్సర్ అయిన దేవ్రీ మేనేజింగ్ డైరెక్టర్ జిగ్నేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి

# బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### - ఏప్రిల్ 27 వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 9 రోజుల పాటు ఉత్సవాల జాతర నిర్వహణ - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



మంగపేట/ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15(ప్రజాదర్బార్): ములుగు జిల్లాలో ఏప్రిల్ 27వ తేదీ సోమవారం నుంచి మే 5వ తేదీ మంగళవారం వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించి, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉ ంది. అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం చేయాలి అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం క్యూ లైన్లలో నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆలయ పరిసరాల్లో, స్నానపు ఘాట్ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో



ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతగా ఉండాలని, అన్నదాన కార్యక్రమాల వద్ద తోపులాట జరగకుండా క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు. ఉత్సవాల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని, ఆలయ వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి.ఎస్.పి కిషోర్, అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం




హుజూర్నగర్: ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్) హుజూర్నగర్ పట్టణంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంచిరెడ్డి రాజేందర్ రెడ్డిల చిత్రపటాలకిపాలాభిషేకం చేసిన హుజూర్నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్అధ్యక్షులు కోతి సంపత్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ చార్జీలు గ్రీన్ టాక్సీ లో లారీ యజమానులు పై ఆర్థిక భారం తగ్గించి లారీ యజమానుల కొరకు కృషి చేస్తున్న తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిరెడ్డి రాజేంద్ర రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 15 సంవత్సరాలు దాటిన లారీలపై ఫిట్నెస్ చార్జీలు 20000 నుండి 25 వేల రూపాయలు అధిక భారాన్ని మోపిన క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 1100 రూపాయల కే ఫిట్నెస్ చేపించే విధంగా కృషిచేసి పాత విధానం తీసుకొచ్చే క్రమం లో ప్రభుత్వ పరంగా సహకరించిన మంత్రిఉత్తంకుమార్ రెడ్డి, రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ కి లారీ అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు శంకర్రావు , ఇన్చార్జి సెక్రెటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ రామిశెట్టి శ్రీనివాస్ , ట్రెజరర్ శ్రీనివాసరాజు , వసంత్ రెడ్డి, రవి రాజు, శివరామరాజు , శ్రీనివాస్, ఆలీ, ఉదయ్, వెంకటేశ్వరావు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమం లో భాగంగా

# చిల్డ్రన్స్ రోడ్డు సేఫ్టీ డే కార్యక్రమం

కోదాడ,ఏప్రిల్15(ప్రజాదర్బార్): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు మూడవ రోజున చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే భాగంగా బుధవారం కోదాడ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తా వద్ద తేజా టాలెంట్ స్కూల్ విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అంజిరెడ్డి విద్యార్థులతో మానవహారం నిర్వహించి రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రోడ్డు నియమాల పట్ల రహదారి వినియోగం పట్ల పాటించాల్సిన జాగ్రత్తల పట్ల తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అంశాల పట్ల వివరించడం జరిగింది. మానవ తప్పిదాల వల్ల అధిక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్ఐ తెలిపారు. నేటి బాలలు రేపటి పౌరులు, రోడ్డు ప్రమాదాలు సంభవించి ఏ ఒక్క యువత అర్ధంతరంగా మరణించకూడదు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తీసుకు వెళ్ళేటప్పుడు తీసుకు వచ్చేటప్పుడు తప్పకుండా ద్విచక్ర వాహనంపై ఉన్నవారు హెల్మెట్స్ ధరించాలి. కార్లు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. హెల్మెట్ వినియోగము సీట్ బెల్ట్ వినియోగం గురించి పిల్లలు తల్లిదండ్రులకు వివరించాలి అని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, యువత త్రిబుల్ రైడింగ్ బైక్ రేసింగ్ లాంటిది నిర్వహించకూడదని తెలిపారు. రహదారి వినియోగంలో విద్యార్థులు యువత తప్పక నియమాలు పాటించాలని జిబ్రా క్రాసింగ్లు వైట్ లైన్స్ ఉన్న చోట రోడ్లు దాటాలని కోరారు.



## సిసిఐలో జరుగుతున్న దొంగ చాటు పనుల పైన

# ఎంపీ ,ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి..

### సీసీఐ సాధన కమిటీ..సిమెంట్ పరిశ్రమ వద్ద నిరసన..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను తుక్కు కిందా అమ్ముకోవాలని చేసే ప్రయత్నంలో భాగంగా నేడు రోడ్లు, క్వాటర్స్ క్లీనింగ్ పనులు జరుగుతున్న క్రమంలోసిసిఐసాధన కమిటీ నాయకులు భూ నిర్వాసితులతో కలిసి జరుగున్న పనులను బుధవారం అడ్డుకొన్నారు. జేసీబీ తో పాటు అక్కడ పనులు చేస్తున్న లేబర్, గుత్తేదారుకు సంబందించిన వ్యక్తులను వెనక్కి పంపించారు. ఈ సందర్బంగా సిసిఐసాధన కమిటీ కో – కన్వీనర్ విజ్జగిరి నారాయణ, నాయకులు బండి దత్తాత్రిలు మాట్లాడుతూ – ఎన్నికల సందర్బంగా బీజేపీ పార్టీకి సంబందించిన అభ్యర్థులను గెలిపిస్తే సిమెంట్ పరిశ్రమ తిరిగి ప్రారంభిస్తామని చెప్పినా మాటలు మరిచిపోయి సిసిఐపరిశ్రమకు సంబందించిన భూములు అమ్ముకోవడానికి అనేక ప్రయత్నలు చేస్తున్నారనీ సిసిఐ పరిశ్రమ నడవడానికి 48.18 మిలియన్ టన్నుల ముడిసరుకు 100 సంవత్సరాలకు సరిపడా నిలువలు ఉన్నాయని,నీటి లభ్యత, బొగ్గ నిల్వలు, విద్యుత్ సౌకర్యం, ఉత్పత్తిని ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికి నేషనల్ హైవే రోడ్డు మార్గం, రైల్వే మార్గం కూడ ఉన్నదనీ తెలిపారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్దరణ కోసం సిసిఐసాధన కమిటీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు కొనసాగుతున్నయని అన్నారు ప్రభుత్వం హయాంలో కేంద్రానికి మూడు సూచనలు చేసిందనీ, 1, కేంద్రం 51 రాష్ట్రం 49 శాతం నిధులతో నడపడం, 2, కేంద్రం పరిశ్రమ నడిపితే కొత్త పరిశ్రమకు ఇచ్చే రాయితీ ఇవ్వడతో పాటు పాత బకాయిలు రద్దు చేయడం 3, కేంద్రం సిమెంట్ పరిశ్రమను పూర్తిగా రాష్ట్రానికి అప్పగించిన వంద శాంతం నిధులతో రాష్ట్ర ప్రభుత్వమే నడపడం అనేది చెప్పారు. కానీ



ఈ డిమాండ్ లో ఏ ఒక్కదానికి కూడ కేంద్రం స్పందించలేదనీ ఆరోపించారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ పునరుద్దరణ విషయంలో స్థానిక బీజేపీ వీూా, వీూ కి ఏమాత్రం పట్టింపు లేదనీ మండిపడ్డారుసిసిఐ పరిశ్రమను ఆదానికి అప్పగించడం, ఘడ్ చాందూర్ లో అదానికి సంబందించిన మరో పరిశ్రమ వద్దకు సిసిఐ యంత్రం సామాగ్రిని తరలించడం అనేది మాకున్న సమాచారం అని తెలిపారు. ఈ దుర్మార్గమైన చర్యను సిసిఐసాధన కమిటీ అడ్డుకుంటుందనీ అన్నారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను ఏమి చేయాలని అనుకుంటున్నారో బీజేపీ పార్టీకి సంబందించిన పాయల శంకర్, గోడం నగేష్ ప్రజలకు సమాధానం చెప్పాలనీ డిమాండ్ చేశారు. సిసిఐపునరుద్దరణ కోసం పాటు పడాలి లేని ఎడల భవిష్యత్ లో భూ నిర్వాసితులు, నిరుద్యోగ యువత అందరితో కలిసి మీ ఇళ్లను ముట్టడి చేయడంతో పాటు పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణకు పునుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిసిఐసాధన కమిటీ కో – కన్వీనర్ విజ్జగిరి నారాయణ, కొండ రమేష్, బండి దత్తాత్రి, అరుణ్ కుమార్,జగన్, భూ నిర్వాసితులు బొల్లు ఈశ్వర్, విట్టల్, ప్రవీణ్ తదితరులు 30 మంది పాల్గొన్నారు.

## ఐఐటి స్టాండర్డ్ లో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన డీఈఓ రమేష్ కుమార్

నాగర్ ర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విదార్థులు ముగ్గురు ఇ- అభ్యాస్ ఫౌండేషన్ ఐఐటి స్టాండర్డ్ లో రాష్ట్రస్థాయి ర్యాంకులు పొందిన సందర్భంగా బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.జర్నలిస్ట్ సయ్యద్ రబ్బాని కూతురు రిదా కరీమా మొదటి ర్యాంకు సాధించారు. 3 తరగతి స్టాండర్డ్ లో అదే పాఠశాలకు చెందిన మహమ్మద్ ఫైజాన్ రెండవ ర్యాంకు సాధించారు.6 తరగతి స్టాండర్డ్ లో మేఘన రాష్ట్రస్థాయిలోమూడవ ర్యాంకు సాధించారు.హైదరాబాద్ లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియం లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లను ఇ-అభ్యాస్ ఫౌండేషన్ బాధ్యులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రతిభను కనబరిచిన లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణించాలని అభిలాషించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఐఐటి స్టాండర్డ్ లో మూడు ర్యాంకులు సాధించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులను ఐఐటి స్థాయిలో రాణించే విధంగా విద్యను అందించిన లిటిల్ ఫ్లవర్ హైనస్కూల్ పాఠశాల యాజమాన్యానికి అధ్యాపకబృందానికిఆయనఅభినందించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల అధ్యాపకులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా విద్యా బోధన సాగించాలని డిఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎగ్జామినేషన్ రాజశేఖర్ రావు,లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సింగిరెడ్డి ఫాతిమారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వీరప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన విద్యా అభిమానులు పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

## అగ్నిమాపక సేవా వారోత్సవాలు

# ప్రజలకు అవగాహన,కర పత్రాలు విడుదల

మక్తల్ ఏప్రిల్ 15 ప్రజాదర్బార్ మక్తల్ నియోజకవర్గం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఆస్తి.ప్రాణ నష్టం ఎక్కువ జరగకుండా అందుబాటులో ఉన్న వస్తువులతో నివారణ చర్యలు చేపట్టాలని. ఫైర్ అధికారి నరేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా బుధవారం మక్తల్ బస్టాండ్లో అగ్నిమాపక సేవా దినోత్సవం సందర్భంగా ప్రయాణికులకు అవగాహన కల్పించి కరపత్రాలు పంచారు.నేటి నుంచి 20తేదీ వరకు నిర్వహించ నున్న అగ్నిమాపక సేవా వారోత్సవాల కరపత్రాలు విడుదల చేసి ప్రారంభించారు. ప్రజలకు అగ్నిమాపక భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అగ్నిప్రమాదం సంభవించినప్పు డు ఫైర్ ఎక్స్టింగ్విషర్ల వినియోగంపై ప్రజలకు ప్రత్యక్ష శిక్షణ ఇస్తామన్నారు. వంటగది భద్రతలో భాగంగా ఎల్పీజీ గ్యాస్ లీకేజీని గుర్తించడం, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యంగా మహిళలకు అవగాహన కల్పిస్తామ న్నారు. బహుళ అంతస్థుల భవనాల్లో అగ్నిమాపక భద్రతా పరికరాల వినియోగం, అత్యవసర సమయాల్లో సురక్షితంగా బయటపడే మార్గాలపై మాక్



డ్రిల్స్.పాఠశాలలు,కళాశాలల్లో విద్యార్థు లకు అగ్నిమాపక భద్రతకు సంబంధించిన ముఖ్య విషయాలను ప్రయాణికులకు వివరించారు. అవగాహన సదస్సులు కొనసాగుతాయన్నారు. ఈకార్యక్రమంలో బి.అనంతయ్య.సి అశోక్. నర్సిములు.వీరన్న. ఆర్టీసీ కంట్రోలర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

### నాగారం ఎస్ఐ ఎస్. చిరంజీవి

నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 15) రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, సురక్షితమైన ప్రయాణం అనేది ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని నాగారం ఎస్సై ఎస్ చిరంజీవి అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు మరియు ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కే. నరసింహ ఆదేశాల మేరకు నాగారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులచే బుధవారం జాతీయ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్.చిరంజీవి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని రోడ్డు భద్రతకు సంబంధించి అందరూ జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డును దాటవలెనని,ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఒకవేళ నడిపినట్లయితే జరిమానాలతో కూడిన ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు.ఆటోలలో పరిమితికి మించిన ప్యాసింజర్స్ తో ప్రయాణం చేయకూడదని, అలా చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్సు లేనటువంటి వారు,18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపరాదు ఒకవేళ నడిపినట్లయితే అది చట్టరీత్య నేరం అన్నారు.అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలకు తల్లిదండ్రులు కానీ ఇతరులు కానీ




వాహనాలు ఇచ్చినట్లయితే వాహనం ఇచ్చిన వారికి 25 వేల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు వాహనం యొక్క ఆర్సీ ఒక సంవత్సరం వరకు సీజ్ చేయబడుతుంది అని తెలిపారు.మనదేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో 80% రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ జాతీయ రోడ్డు భద్రతకు సంబంధించి అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వేముల బాలరాజు పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విజయలక్ష్మి లింగరాజు రవి సోమసుందర్ కృష్ణ సాధన రాధా హసీనా సుమారాణి నాగరాజు వీరన్న అశోక్ కలింగయ్య మహేష్ లింగయ్య వెంకన్న నరేష్ పిడి మహేష్ సాయిరాం తిరుమల వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడిగాలులు పట్ల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్




ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: జిల్లా వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. సాధారణ స్థాయికి మించి 1.5లీజ నుండి 3.5లీజ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని, జిల్లాలో వచ్చే వారం రోజుల పాటు వేడి గాలులు (హీట్‌వేవ్) ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, ట్రాఫిక్ కూడళ్ల వద్ద అవసరమైన ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, రెడ్‌క్రాస్ వంటి సేవా సంస్థలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. చలివేంద్రాల్లో ప్రజలకు తాగునీటితో పాటు ఓఆర్ఎస్ (ూ=ూ) ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రజలు తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని సూచించారు. జిల్లాలో హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్‌ను అత్యవసరంగా సిద్ధం చేసి అమలు చేయాలని, ప్రదేశాల వారీగా వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ (×వీణ) వెబ్‌సైట్ ద్వారా నిరంతరం పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు అప్రమత్తంగా ఉండాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, డీహైడ్రేషన్ చికిత్సకు అవసరమైన ఔషధాలను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు.

## సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన




పజాదర్బార్, ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం మరియు "అరైవ్ అలీవ్" కార్యక్రమం భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల, ఇబ్రహీంపట్నంలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, రైడర్లకు హెల్మెట్ వినియోగం,సీట్ బెల్ట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలు, స్కూల్ పిల్లలను అనుమతికి మించి వాహనాలలో తీసుకెళ్లడం, స్కూల్ దగ్గర అధిక వేగం ప్రమాదాలు విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు లేఖలు రాశారు (ఉదా: "నాన్న, నా కోసం, అమ్మ కోసం మీరు హెల్మెట్ ధరించండి "), అలాగే విద్యార్థులు, పోలీసులు మరియు వాలంటీర్లు కలిసి చైల్డ్ రోడ్ సేఫ్టీ కోసం హ్యూమన్ చైన్ నిర్వహించారు. రోడ్ సేఫ్టీ ప్రమాణం ( ప్రతిజ్ఞ ) చేయించబడింది, స్కూల్ ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ ఎస్.ఎహ్.ఓ జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సిఎహ్.జితేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్ శాఖ నుండి జి.వి.ఎస్ అనూష (ఎఎంవిఐ/ఎంవిఐ), ఆర్ అండ్ బి శాఖ నుండి వినోద్ కుమార్ (ఎఈఈ), విద్యార్థులు, కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.

## ముందుగానే నివారణ చర్యలు

# చేపట్టాలి.. ఎమ్మెల్యే పాయల శంకర్..

ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: ప్రమాదాలు జరిగిన తరువాత వాటి పరిణామాలను ఎదుర్కోవడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు.బుధవారం ఆదిలాబాద్‌లోని ఓ పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో "ప్రజా పాలనలో 99 రోజుల భాగంగా" నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభాధ్యక్షులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన తరువాత వాటి పరిణామాలను ఎదుర్కోవడం కంటే ముందుగానే నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని, రోడ్డు ప్రమాదాల బాధితులకు మాత్రమే కాకుండా వారి కుటుంబాలకు కూడా తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. వాహనం కొనుగోలు చేసే ముందు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ వివరాలను పరిశీలించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం




వంటి రోడ్డు భద్రతా చర్యలను తప్పనిసరిగా అనుసరించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి మంచి రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అభినందిస్తూ, ఈ కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి మూలలో నిర్వహించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### -మునగాల సీ.ఐ రామకృష్ణారెడ్డి

మునగాల ఏప్రిల్ 15(ప్రజా దర్బార్) విద్యార్థులు రోడ్డు నియమాల పట్ల, రహదారి వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ డే కార్యక్రమంలో బుధవారం రోడ్డు నియమాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేటి యువత రేపటి పౌరులుగా దేశాన్ని తీర్చిదిద్దే బాధ్యత మీ చేతిలోనే ఉంటుంది కనుక యువత రోడ్డు ప్రమాదంలో మరణించవద్దని అన్నారు. విద్యార్థులు అనవసరంగా త్రిబుల్ రైడింగ్, బైక్ రైడింగ్ చేయకూడదని విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను ఆగం చేసుకోవద్దని కోరారు. యువత 18 సంవత్సరాల నిండిన తరువాతనే ద్విచక్ర వాహనాలు నడిపే అర్హత ఉంటుందని అన్నారు. తమ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని తల్లిదండ్రులకు సూచనలు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువత రోడ్డు దాటేటప్పుడు జిబ్రా క్రాసింగ్లు వైట్ లైన్ ఉన్నచోటనే రోడ్డు దాటాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్ యాదవ్...



ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15: ఆదిలాబాద్ జిల్లాకి చెందిన వేణుగోపాల్ యాదవ్ జాతీయ బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు(ఘ్వ జఱఎవ జూతీవంఱనవత్)గా ఎన్నికయ్యారు ,బుధవారం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ ల చేతుల మీదుగా ఈమేరకు నియామక పత్రాన్ని కార్యాలయంలో వేణుగోపాల్ యాదవ్ కు అందించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల బలోపేతానికి, వారి అభివృద్ధికి, బిసి సమస్యల పైన ఎప్పటికప్పుడు యువ నాయకులు ఉద్యమిస్తూ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పూర్తి కమిటీలు ఏర్పాటు చేసి సంఘాన్ని బలోపేతం చేయాలనీ సూచించారు. ఇటీవల మరణించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఈర్ల సత్యనారాయణ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. అనంతరం వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ఉప అధ్యక్షులుగా నియమించినందుకు, దీనికి సహకరించిన జాతీయ అధ్యక్షులు కృష్ణయ్యకి, వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కి, జాతీయ యువజన అధ్యక్షులు కిషోర్ కి, ఇతర బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వైఎస్ఆర్టీపీ షర్మిల పార్టీ నుండి తెలంగాణ జాగృతి లోకి చేరిక...




హుజురాబాద్/ జమ్మికుంట ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్): జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్ తో పాటు యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు మంగళవారం తెలంగాణ జాగృ తి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కవిత వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంబాల హరీష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ ప్రతి కార్యకర్తతో కలుపుకొని పోతూ అందరికీ అందుబాటులో ఉంటానని చెప్పారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి ఈ వేదిక అనుకూలమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు షాద్ నగర్‌లో మున్సిపల్ సభ సమావేశం

రంగారెడ్డి ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక)"లో భాగంగా షాద్ నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ సభ సమావేశం నిర్వహించనున్నారు. నేడు ఉదయం 10:00 గంటలకు షాద్ నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో ఈ సమావేశం జరగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నిర్వహణకు సంబంధించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ మేరకు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశానికి గౌరవ చైర్మన్, వైస్ చైర్మన్, అన్ని కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావలసిందిగా కోరారు. తమ తమ శాఖల పరిధిలో 99 రోజుల కార్యక్రమంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రగతి నివేదికలను సభలో సమర్పించాలని సూచించారు. అలాగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక అమలుపై సమగ్రంగా చర్చించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## నేత్రా నందంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు.

మక్తల్ ఏప్రిల్15 ప్రజాదర్బార్ మక్తల్ నియోజకవర్గం మక్తల్ పట్టణంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు కన్నుల పండుగా స్వామి శరణు ఘోషల మధ్యన ఘనంగా జరిగింది. మక్తల్ పట్టణంలో కొలువై ఉన్న అయ్యప్ప స్వామి మందిరంలో అయ్యప్ప స్వామికి ఉదయం పలు రకాల పానీయాలతో అభిషేకాలు పుష్పాలతో అర్చన పూజలను పూజారులు మంజునాథ్. దశరథ చారి ఘనంగా నిర్వహిం చారు స్వామి కి మహా మంగళహారతి నిర్వహించారు. గత 50 సంవత్సరాలుగా పట్టణంలో అయ్యప్ప స్వామి మాలలేసి దీక్ష చేస్తుం టారు.



# రక్షకులే భక్షకులయ్యారా.. పన్నెండు రోజులుగా భర్త ఆచూకీ గల్లంతు!

### - ఏసీపీ, సీఐ, ఎస్సైల వేధింపుల వల్లే ఆత్మహత్యాయత్నం - వరంగల్‌లో దేశాయిపేట మహిళ సూసైడ్ నోట్ కలకలం - మార్కెట్ చైర్మన్ ఒత్తిడి.. తప్పుడు కేసులు - బతికున్నాడో లేదో చెప్పాలంటూ బాధితురాలి ఆవేదన



వరంగల్ క్రైమ్(ప్రజాదర్బార్ ప్రతినిధి)15ఏప్రిల్: నగరంలో పోలీసుల తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్న ఘటన దేశాయిపేటలో వెలుగుచూసింది, రక్షించాల్సిన రక్షకభటులే తమ ఉసురు తీయాలని చూస్తున్నారంటూ ఓ మహిళ ఆసుపత్రి పాలై ప్రాణాపాయ స్థితిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దేశాయిపేటకు చెందిన ఈ మహిళ భర్తను పోలీసులు అదుపులోకి తీసుకొని పన్నెండు రోజులు గడుస్తున్నా కనీసం ఆయన ఆచూకీ తెలపకపోవడం, అసలు బతికున్నాడో లేదో అన్న కనీస సమాచారం కూడా ఇవ్వకుండా చీకటి గదిలో ఉంచడంతో ఆ కుటుంబం తీవ్ర మనోవేదనకు గురైంది. మామునూరు ఏసిపి, ఏనుమాముల సిఐ, ఎస్సై జి.రాజు తమను కనీసం మాట్లాడనివ్వకుండా, కలవనివ్వకుండా మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని బాధితురాలు మాధవి తాను రాసిన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా పేర్కొనడం స్థానిక పోలీసు వ్యవస్థ పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారం వెనుక మార్కెట్ చైర్మన్ హస్తం ఉందని, పత్రికలు మరియు మీడియాల సాక్షిగా రెండు కోట్లు, నాలుగు కోట్లు అంటూ తమపై లేనిపోని అపవాదులు మోపుతూ, తమకు ఎలాంటి సంబంధం లేని ఆర్థిక లావాదేవీల విషయంలో తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. కనీసం కనికరం లేకుండా చిన్నపిల్ల అయిన తన కూతురిని సైతం ఈ కేసుల్లో ఇరికించి, ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్ల చుట్టూ తిప్పుకుంటూ, కనీసం కాళ్లు మొక్కినా కనికరించకుండా పోలీసుల కస్టడీలో టార్చర్ పెడుతున్నారని ఆమె కన్నీటి పర్యంతమైంది. గత పన్నెండు రోజులుగా ఈ నరకాన్ని భరించలేక, మానసికంగా పూర్తిగా కుంగిపోయిన ఆ మహిళ తనకు ఇక చావే శరణ్యమని భావించి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు ఒడిగట్టడం తీవ్ర విషాదం నింపింది. ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రి బెడ్‌పై నుంచి ముక్కుకు పైపులతో శ్వాస తీసుకుంటూ ఆమె చేసిన ఆర్తనాదాలు, వీడియోలో వెలిబుచ్చిన ఆవేదన చూసిన ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేస్తున్నాయి. సామాన్యులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే కొందరు పెద్దల కనుసన్నల్లో పనిచేస్తూ ఇలా ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసి బలితీసుకోవడానికి సిద్ధపడటం దారుణమని నెటిజన్లు సైతం మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే ఈ ఘటనపై స్పందించి, అక్రమ నిర్బంధంలో ఉన్న ఆమె భర్తను బయటకు తీసుకురావాలని, ఈ దారుణానికి ఒడిగట్టిన పోలీసు అధికారులతో పాటు ఒత్తిడి తెచ్చిన నాయకులపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ప్రజా సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు భద్రత నియమాలు అన్ని వర్గాల ప్రజలు పాటించాలి

### - మంగపేట పోలీస్ శాఖ ప్రతిజ్ఞ



మంగపేట. ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) మంగపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ పాత బస్టాండ్ వద్ద రోడ్డు భద్రత నియమాలను అందరూ కచ్చితంగా పాటించి ప్రమాదాలు జరగకుండా సహకరిస్తామని బుధవారం వివిధ వర్గాల ప్రజలతో ప్రమాణం (ప్రతిజ్ఞ) చేయించారు. స్థానిక ఎస్సైలు శ్రీకాంత్, టీవీ ఆర్ సూరి లు ప్రతిజ్ఞ నియమాలను చదివి వినిపించారు. డ్రైవింగ్ నియమాలను రోజూ వారిగా మెరుగుపరుచుకుంటామని, అన్ని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తామని, డ్రైవింగ్, రైడింగ్ వేసేటప్పుడు విధిగా హెల్మెట్ ధరిస్తామని, సీట్ బెల్ట్ రక్షణగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. తాము ప్రభుత్వ నిబంధనలు వాహన నియమాలు పాటిస్తూ అతివేగం జరగకుండా వేగ నియంత్రణలు చేసుకుంటూ ప్రయాణం చేస్తామని ప్రతిన బూనారు. మద్యం సేవించి వాహనాలు నడపమని, సేవించి నడిపితే చర్యలు తీసుకోవడానికి తాము సహకరిస్తామని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వమని, ఒకవేళ ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రతిజ్ఞ బూనారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు. మహిళలు యువకులు , విద్యార్థులు వ్యాపారులు మీద వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## స్థలం ప్రైవేట్ ది కబ్జా మున్సిపాలిటీ

### కొంతమంది ప్రయోజనం కోసం నా స్థలాన్ని దారి చేయటం అన్యాయం

### స్థల యజమాని వేముల శ్రీనివాసరావు



కోదాడ,ఏప్రిల్ 15(ప్రజాదర్బార్ ): నా సొంత స్థలాన్ని మున్సిపల్ అధికారులు అక్రమంగా స్వాధీనం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని స్థల యజమాని వేముల శ్రీనివాసరావు వాపోయాడు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని గుడిబండ రోడ్డులో సర్వే నంబరు 524 లోని 152 గజాలను 2008 సంవత్సరం లో కొన్నాను. ఆ కొంత స్థలంలో కొందరి ప్రయోజనం కోసం దారి నిమిత్తం 2015లో మున్సిపాలిటీ వారు స్వాధీనానికి నా స్థలంపై వచ్చినప్పుడు కోర్టుకు వెళ్లానని అప్పుడు మున్సిపాలిటీ వారు ఆ స్థలం పై వెళ్లలేదని ఉన్న పొజిషన్ లోనే ఉన్నదని కోర్టు కు వివరణ ఇచ్చుకున్నారు. దాంతో కోర్టు మున్సిపాలిటీ వారు నీ స్థలం పై రానప్పుడు నీవు ఎందుకు కేసు వేశావు అని నన్ను అడిగారని అన్నారు. మరల ఈరోజు(బుధవారం) పోలీసు బందోబస్తుతో మున్సిపాలిటీ వారు జెసిబిలతో నా స్థలాన్ని కబ్జా చేస్తున్నారని బాధితుడు వాపోయాడు. మున్సిపాలిటీ వారు ప్రజాప్రయోజనాల కోసం భూమిని స్వాధీనం చేసుకునేటప్పుడు చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలి కానీ అదేమీ లేకుండా దౌర్జన్యంగా ప్రైవేటు స్థలం లోకి వచ్చి స్వాధీనం చేసుకోవటం ఏమిటని, నష్టపరిహారం చెల్లించకపోతే దీనిపై కోర్టుకు వెళ్లి మున్సిపాలిటీ వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీ వారు ఎవరి స్థలాన్ని కబ్జా చేయట్లేదని కోర్టు నుంచి ఆదేశాలతోనే ప్రజా ప్రయోజనాల కై దారిని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## విద్యార్థులు సత్ప్రవర్తనను అలవర్చుకోవాలి



నంగునూరు ఏప్రిల్15 (ప్రజాదర్బార్) : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే సత్ప్రవర్తన అలవర్చుకోవాలని గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు చాడ వీరారెడ్డి అన్నారు. గట్లమల్యాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే, ఐదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వీరారెడ్డి మాట్లాడుతూ...మానవ జీవితంలో ప్రాథమిక దశ చాలా కీలకమైనది అన్నారు. ఈ దశలో విద్యార్థి సత్ప్రవర్తన అలవర్చుకోని అత్యుత్తమ జీవన విధానానికి పునాది వేసుకోవాలని సూచించారు. పాఠశాలలో యూకేజీ అభ్యసించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఐదు సంవత్సరాలుగా పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు తమను సొంత పిల్లల్లా చూసుకున్నారని చక్కటి విద్యాభ్యాసాన్ని అందించారని చెప్పారు. తమ వల్ల పొరపాటు జరిగితే క్షమించాలని కోరుతూ పాఠశాల విడిచి వెళ్లాలంటే చాలా బాధగా ఉందంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కోరారు. అదే విద్యార్థులు తమకు ఇచ్చే గురుదక్షిణ అని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మెరుగు వెంకటి, గడీల శ్రీకాంత్, వైఎస్ఎన్ అన్నపూర్ణ, లావణ్య, వనజ, వైష్ణవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా తుడుం దెబ్బ నూతన కమిటీలో కరకగూడెం నాయకత్వం



కరకగూడెం,ఏప్రిల్ 15(ప్రజాదర్బార్ ):డా. బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హక్కుల సంరక్షలో బాగంగా మహనీయులను స్మరించుకుంటూ పాల్వంచ పట్టణ కేంద్రంగా కొమరం భీమ్ భవనం నందు తుడుందెబ్బ జాతీయ-రాష్ట్ర నాయకత్వం సమక్షంలో భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ భద్రాద్రి జిల్లా నూతన కమిటీ ఎన్నికలో కరకగూడెం మండల నాయకత్వం నుండి జిల్లా కమిటీలో భద్రాద్రి జిల్లా తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శిగా పోలెబోయిన వెంకటనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా కలం వేణుగోపాల్, ప్రచార కార్యదర్శిగా సుతారి నాగేశ్వరావు,ఏ ఎస్ యూ ఉపాధ్యక్షులుగా ఇర్ప నాగకృష్ణ ఎన్నిక కావడం జరిగింది.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



అశ్వాపురం, ప్రజాదర్బార్, ఏప్రిల్ 15. మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గృహావసరాలను తీర్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. రానున్న కొద్ది రోజుల్లో తెలంగాణ రాష్ట్రం లో మరో విడుత ఇందిరమ్మ ఇల్లు జాతర మొదలవుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు సైదమ్మ, వేముల శిరీష, ముమ్మడి స్వరూప తమ కొత్త ఇళ్లలో గృహప్రవేశం చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మఇల్లు లబ్దిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, తహశీల్దార్ సూర్యప్రకాష్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సినియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై ఉదయ్ కిరణ్



జన్నారం, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ముందుకు వచ్చిన పద్మశాలి సంఘం సభ్యులను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి, ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. అనంతరం ఎస్సై ఉదయ్ కిరణ్‌ను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ గంగయ్య, పొనకల్ అధ్యక్షుడు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు కందుల రమేష్, అంజన్న, శ్రీనివాస్, నరేందర్, వేణు, సత్యం, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ భద్రత వారోత్సవాలు- గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో

మల్దకల్ ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల్ బిజ్వారం గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపా ధ్యాయులచే ర్యాలీ గా నినాదాలతో ప్లకార్డులతో వైఎస్ఆర్ సర్కిల్లో మా నవహారంగా రోడ్ భద్రత నిబంధన నియమాలను నినాదాలు విద్యార్థులచే ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కుటుం బాన్ని కాపాడుకో వాలని సూచించడం జరిగింది



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Thursday, April, 16, 2026

## ఉమిత్యాల గ్రామంలో కోతుల బెడద



కేటి దొడ్డి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామం లో కోతుల బెడద.. ఉందని గ్రామ ప్రజలు అంటున్నారు. అలాగే గ్రామ ప్రజలు పొలాల పనులకు ఇతరత్రా పనులకు బయటకు పోయినప్పుడు, ఇండ్ల మీదికి వెళ్లి స్వైర విహారం కోతులు చేస్తున్నాయని గ్రామ ప్రజలు తెలియపరిచారు. మరియు వెంటనే గ్రామంలో కోతుల బెడద లేకుండా చేయాలని గ్రామ ప్రజలు సంబంధించిన అధికారులు కోరారు.

## తునికిపల్లి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నిజాంసాగర్ (జుక్కల్) ఏప్రిల్ 15, ప్రజాదర్బార్:మహమ్మద్ నగర్ మండలంలోని తునికి పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయలు మంజూరు కావడంతో బుధవారం సీసీ రోడ్డు పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు కృషితో సీసీ రోడ్డు కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి లు,ఉపసర్పంచ్ భీమన్ పల్లి శంకర్, ఎఎంసి డైరెక్టర్ కమ్మరి కృష్ణ,నాయకులు సిర్నాపల్లి శంకర్,అంజయ్య, లింగాల నర్సింలు,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## అయోధ్యపురంలో రోడ్డు భద్రతా ర్యాలీ.



కాజీపేట ప్రజాదర్బార్ ఏప్రిల్ 14:ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకురోడ్డుభద్రతా వారోత్సవాల్లో గ్రామ పోలీస్ అధికారి ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయోధ్యపురం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మూడవరోజు క్షేమంగావెళ్లి లాభంగారండి (అరేయ్ అండ్ అలైవ్) అనే అంశంపైన విద్యార్థులు గ్రామ వీధులలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు ఇచ్చారు. రోడ్ సేఫ్టీ అనే అంశం పైన పోలీస్ అధికారులు ఎన్ శ్రీనివాస్,బి శ్రీనివాస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వాహనాల ఆవశ్యకత అవసరం రోజురోజుకు పెరుగుతున్న ఈ సమాజంలో రోడ్డు వెంబడి ఎలా వెళ్లాలి ఎటువైపు వెళ్ళాలో వివరించారు. రోడ్డు నియమాలు అతిక్రమించకూడదని చిన్నారులకు తెలియజేశారు. విద్యార్థుల చేత రోడ్డుభద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మన్నె చంద్రయ్య,శారదాదేవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈనెల 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష: ప్రిన్సిపల్

ప్రజా దర్బార్, తిరుమలగిరి, ఏప్రిల్ 15: తిరుమలగిరి మండలంలోని అనంతారం మోడల్ స్కూల్ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7-10 తరగతులకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి అభ్యర్థులు తమ హాల్ టికెట్స్ ను మోడల్ స్కూల్ అధికారిక వెబ్సైట్ ద్వారా కానీ లేదా స్కూల్ ఆఫీసులో కానీ హాల్ టికెట్స్ ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.



# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

### నాగారం ఎంపీడీవో ఎ.భీమ్ సింగ్



నాగారం ప్రజాదర్బార్: (ఏప్రిల్ 15) గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమైనదని నాగారం ఎంపీడీవో ఎ.భీమ్ సింగ్ అన్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల నూతన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం వర్ధమానుకోట రైతు వేదికలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు మెంబర్లకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక మైన బాధ్యతలు కట్టబెట్టిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్క రించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన కోట సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు, టిఓటి లు వెంకన్న, అరుణ్, నవీన్ రెడ్డి, సూపరింటెండెంట్ మల్లీశ్వర్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల అనారోగ్యానికి శాపం....పోషకాహార లోపం



నంగునూరు ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) : పోషకాహార లోపం వల్ల పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపించి అభ్యసన సమస్యలు ఎదురవుతున్నాయని సు ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగరాజు, మహేశ్ అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాలలో బుధవారం డీఎక్స్ఎన్ సంస్థ సహకారంతో సున్యాటీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓడీఓసీ(వన్ డాలర్ వన్ చైల్డ్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. విద్యార్థుల ఎత్తు, బరువు నమోదు చేశారు. బీఎంఐ వివరాలను సేకరించారు. బీఎమ్ఐ తక్కువగా ఉన్న పిల్లలకు స్పిరులినా మాత్రలు అందించారు. అనంతరం పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఓడీఓసీ(వన్ డాలర్ వన్ చైల్డ్) కార్యక్రమం ప్రపంచంలోని అనేక దేశాలలో కూడా అమలు అవుతోందన్నారు. పిల్లల ఆరోగ్యం, పోషకాహార స్థాయిని మెరుగుపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తోందని చెప్పారు. పిల్లల ఆరోగ్యాన్ని మెరుగు పరిచి, పోషకాహార లోపాన్ని తగ్గించడం, పిల్లల ఎదుగుదలలో వచ్చే సమస్యలను ముందుగానే గుర్తించడం, అవసరమైన పిల్లలకు స్పిరులినా వంటి పోషకాహారం అందించడం, పిల్లల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ, ఆరోగ్యవంతమైన భవిష్యత్ తరాన్ని నిర్మించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్పిరులినా వినియోగం ద్వారా రోగ నిరోధక శక్తి పెరగడం, హీమోగ్లోబిన్ స్థాయి మెరుగు పడడం, శక్తి పెరిగి, మెదడు అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు కలుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్య పరిస్థితులు గణనీయంగా మెరుగు పడుతున్నాయని అన్నారు.

# చెక్ పోస్ట్ భారీకేడ్లను అందించిన మెడికల్ షాప్ యాజమాన్యం..!-- అభినందించిన ఏసిపి సదానందం




హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)హుస్నాబాద్ పట్టణంలోని హుస్నాబాద్ మెడికల్ ఫార్మసీ ప్రారంభించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హుస్నాబాద్ పోలీసులకు మెడికల్ షాప్ యాజమాన్యం 15 చెక్ పోస్ట్ బారికేడ్ లను అందజేశారు. ఈ సందర్భంగా బారికేడ్ లను అందించిన మెడికల్ ఫార్మసీ యాజమాన్యాన్ని హుస్నాబాద్ ఏసిపి సదానందం అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఏసీపి మాట్లాడుతూ సమాజంలో సేవ చేయాలనే ఆలోచన ఉండాలని అది పది మందిలో చాలా గుర్తింపునిస్తుందన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలు ఏదైనా ప్రజల కోసం చేయడం చాలా చాలా మంచి పనిని యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్సై లక్ష్మారెడ్డి, హుస్నాబాద్ ఫార్మసీ యజమానులు ఆంజనేయులు గౌడ్, వేణు, తిరుపతి, మహేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# "అర్రైవ్ అలైవ్" లో భాగంగా స్కూల్ బస్సులు తనిఖీ



ములుగు,ఏప్రిల్ 15(ప్రజాదర్బార్): ములుగు పట్టణం లోని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన స్కూల్ బస్సులను ములుగు ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అర్రైవ్ అలైవ్"కార్యక్రమంలో భాగంగా ములుగు సిఐ దారం సురేష్ ఆధ్వర్యంలో తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల యొక్క ఫిట్నెస్, పొల్యూషన్, డ్రైవర్ లైసెన్స్ ఇతర పత్రాలను పరిశీలించడం జరిగింది. అనంతం బస్ డ్రైవర్స్ కు,పలు సూచనలు ఇవ్వడం జరిగింది. చిన్న పిల్లలు ఉన్నారు కాబట్టి రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించి సురక్షితంగా వారిని వారి గమ్య స్థానానికి చేరవేయా.లని తెలిపినారు ఈ తనిఖీలలో ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ దారం సురేష్ తో పాటు, ములుగు జిల్లా ఆర్టీవో అధికారి అయిన శ్రీనివాస్, ములుగు ఎస్సై యు. ఉపేందర్ ములుగు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి సి పి ఎన్ డి టి ఆక్టును దుర్వినియోగం చేస్తే చట్ట ప్రకారం చర్యలు డాక్టర్ శ్రవణ్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్




హుజురాబాద్/ హుజురాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 15 ( ప్రజా దర్బార్): డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నస్ సెంటర్ మరియు లోటస్ డయాగ్నిస్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి ఆక్టును (గర్భధారణకు ముందు మరియు ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994.) పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పి ఎన్ డి టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలి



అడవిదేవులపల్లి ఏప్రిల్ 15 ప్రజా దర్బార్: ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా,ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ లో ఎరువుల వంటి పథకాలు లబ్ధి పొందేందుకు రైతులు తమ ఒకే మొబైల్ నంబర్ను నమోదు చేసుకోవాలని,ఒకవేళ పాత ఫోన్ నంబర్ అందుబాటులో లేకపోయినా లేదా పనిచేయకపోయినా,రైతులు వెంటనే సంబంధిత ఏఈఓను సంప్రదించి కొత్త ఫోన్ నంబర్ను అప్డేట్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి సరిత రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్ నెంబర్ అప్డేట్ లేకపోతే ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని,ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం కొన్ని నిబంధనలను గుర్తుచేసిందని, వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ శాతం అనేది చాలా ముఖ్యమని ?రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు ఆరబోసి,తేమ శాతం తక్కువగా ఉండేలా చూసుకోవాలని,తేమ శాతం ఎక్కువగా ఉంటే మిల్లుల వద్ద కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరిగే అవకాశం ఉంటుందన్నారు.

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక



నడిగూడెం, ప్రజాదర్బార్, ఏప్రిల్ 15:తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు "మండల సభ" నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్సూర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా "మండల సభ" లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి, రైతు రుణమాఫీ, రైతు భరోసా, చేయూత పెన్షన్లు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ వడ్డీ లేని రుణాలు మొదలైన వాటిని మండల సభలో చర్చ చేపట్టనట్లు తెలిపారు. మండల సభకు మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావలసిందిగా సూచించారు

## సంతాన మల్లికార్జునుడికి అన్నాభిషేకం



కొండపాక (ప్రజాదర్బార్) ఏప్రిల్ 15:సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధి మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామికి చైత్ర మాస శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో అన్నపూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆరున్నర గంటలకు గణపతిపూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గామాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం సుబ్రహ్మణ్య స్వామికి విశేష అభిషేకం నిర్వహించారు. తదనంతరం లఘున్యాస పూర్వకంగా సంతాన మల్లికార్జున స్వామికి అన్నపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు చీకోటి రాజేంద్ర ప్రసాద్, మర్యాల రవీంద్ర, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌తోనే ఉద్యోగాలు




జగదేవపూర్ (ప్రజాదర్బార్) ఏప్రిల్ 15 ఇంటర్మీడియట్ స్థాయిలోనే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అందుతున్నాయి. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎల్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా విజయవంతమైంది. ఈ మేళాలో 81 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 47 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జగదేవపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి 8 మంది విద్యార్థులు పాల్గొనగా, అందులో 4 మంది ఉద్యోగ అర్హత సాధించడం విశేషం. అంతకుముందు ఇదే కళాశాలలో హెటిరో లాబరేటరీస్ నిర్వహించిన జాబ్ మేళాలో 30 మంది విద్యార్థులు హాజరై, 10 మంది ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కంపెనీలు ఉద్యోగంతో పాటు ఉచితంగా చదువుకునే అవకాశం కల్పిస్తామని యాజమాన్యాలు వెల్లడించాయి. దీంతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ రాజన్న, అధ్యాపక బృందం అభినందించారు.

## లక్ష తమలపాకుల పూజలో దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

హస్తినాపురం ఏప్రిల్ 15(ప్రజా దర్బార్) కర్మన్ ఘాట్ శ్రీ హనుమాన్ దేవాలయం లో స్వామి వారికి విశేషంగా నిర్వహించిన "లక్ష తమలపాకుల" పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ లావణ్య, చైర్మన్ సత్యనారాయణ రెడ్డి సుధీర్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముద్ద రాజేశ్వరి, మాజీ ధర్మకర్తలు ముద్ద కళ్యాణ్, మధు సాగర్, యాది రెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు..

- వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి......

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్....







**మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15:( ప్రజా దర్బార్ )**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 21 మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ . అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఎండలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండలు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్దులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి..!

- తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు

- హుస్నాబాద్ ఏసిపి, ఎస్. సదానందం





**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)**హుస్నాబాద్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్, మాంటిస్సోరి, సి.వి. రామన్ తదితర పాఠశాలలలో హుస్నాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ - ఎలైవ్ లో భాగంగా "చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ" కార్యక్రమం బుధవారం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఏసీపీ సౌదారపు సదానందం హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పిల్లలు కేవలం తమ భద్రతకే కాకుండా తమ తల్లిదండ్రుల బాధ్యతను కూడా గుర్తుచేసే పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా పుట్టినరోజు వేడుకల సందర్భంగా తల్లిదండ్రులకు హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని, దీని ద్వారా కుటుంబంలో రోడ్డు భద్రతపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఏసిపి నేతృత్వంలో పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులపై ఏ విధమైన బాధ్యత తీసుకుంటారో వాటిపై ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది.స్కూల్ బస్సుల్లో విద్యార్థులు ప్రయాణించే సమయంలో చేతులు బయటకు పెట్టకుండా జాగ్రత్త వహించాలని డ్రైవర్లు క్లీనర్లు ఈ విషయంలో ఏమరుపాటు కూడదన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రత నియమాలపై అవగాహన పొందారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగంపై వివరించారు. మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని అలాగే హెల్మెట్ లేని ప్రయాణం చేయవద్దని ఇది పిల్లలు ప్రత్యేకంగా గుర్తు ఎరగాలని సూచించారు అలాగే స్కూల్ బస్ డ్రైవర్ లు, క్లీనర్లు కూడా విద్యార్థిని విద్యార్థుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఏసీపీ సదానందం సూచించారు. స్కూల్ బస్సులో విద్యార్థిని విద్యార్థులు ఎక్కి కూర్చున్నాక తర్వాత కిటికీ లోంచి చేతులు బయటపెట్టకుండా జాగ్రత్తలు వహించాలని ప్రత్యేకంగా డ్రైవర్లు క్లీనర్లకు సూచించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు చర్యలు చేపట్టాలని అదేవిధంగా హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయొద్దని డ్రైవింగ్ లైసెన్సు వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడపకూడదని తెలిపారు.

# జగదాంబ తండా చౌరస్తాలో పీడీఎస్ అన్నం రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుపడ్డారు





**రామరెడ్డి, 15 ఏప్రిల్, ( ప్రజాదర్బార్ )** : రామారెడ్డి మండలం, జగదాంబ తండా చౌరస్తా ప్రాంతంలో ఉదయం వాహన తనిఖీలు జరుగుతుండగా మాచారెడ్డి మండలం జూలూరి గ్రామా నికి చెందిన శ్రీ చరణ్, దుద్దెల్లా రమేష్‌లు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) అన్నానికీ ఉప యోగపడే బియ్యం రహస్యంగా తరలిస్తుండగా పట్టుపడ్డారు. వారు మారుతి 800, ఓమ్నీ రెండు వాహనాల్లో అక్రమంగా అన్నాన్ని రవాణా చేస్తు న్నారని గుర్తించిన పోలీసులు వెంటనే చర్య తీసుకుని కేసు నమోదు చేశారు. పోలీసుల తనిఖీల సమయంలో వాహనాల్లో పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం లోడ్ చేస్తుండగా ఒక్క సమా చారంతో బియ్యాన్ని. అక్రమ రవాణా చేయడం వల్ల బహుశా చోరీ చేసి బ్లాక్ మార్కెట్‌లో అమ్మ కానికి తీసుకెళు న్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జగదాంబ తండా చౌరస్తా ప్రాంతంలో రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు వాహన తనిఖీలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఘటన జరగడం పట్ల స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పీడీఎస్ బియ్యన్ని పేదలకు, అర్హులకు ఉచితంగా అందించే పథకం కింద భద్రతగా సరఫరా చేసే అన్నాన్ని అక్రమంగా రవాణా చేయడం తీవ్రమైన నేరం. ఇలాంటి సంఘటనలు తెలంగాణలో తరచూ జరుగుతు న్నాయి. ముందుగా కోవ్వూరు, మాచారెడ్డి మండలాల్లో పీడీఎస్ అన్నం చోరీలు, అక్రమ రవా ణా గురించి జిల్లా పోలీసులు ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ ఘటన జరిగిన తర్వాత స్థానిక పోలీసులు మరింత కఠిన తనిఖీలు చేపట్టనున్నారు. శ్రీ చరణ్, రమేష్‌లు మాచారెడ్డి మండలం జూలూరి గ్రామానికి చెందినవారు. వారి వ్యాపార వివరాలు, అన్నం మూలం గురించి విచారణ జరుగుతోంది. ఈ రెండు వాహనాల్లో ఉన్న అన్నం మొత్తం పోలీసుల సీజ్ చేశామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరిన్ని వివరాలు తెలిసే వరకు వారిద్దరినీ పోలీస్ అరుపులు ఉంచారని తెలిపారు.జిల్లా సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీసులు పిడిఎస్ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు మరింత శ్రద్ధగా ఉండాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.స్థానికులు ఈ ఘటనపై స్వాగతించారు. పిడిఎస్ అన్నాన్ని చేతిలోకి తీసుకుని బ్లాక్‌మార్కెట్‌లో ధరలు పెంచి అమ్మే గ్యాంగ్‌లు ఎక్కువవుతున్నా యని, పోలీసుల చర్యలు స్వాగతిస్తున్నామని చెబుతున్నారు. ఈ అక్రమాలు ఆగిపోవడానికి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రహదారి నిబందనలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి వుండాలి

- జిల్లా కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ :(ప్రజా దర్బార్)ఏప్రిల్ :15**2026 ప్రతి పౌరుడు రహదారి నిబంధనల పై అవగాహన కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ,ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులతో రహదారి నిబందల పై నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, జిల్లా రవాణా శాఖ అధికారి రాంచందర్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి నిబంధనల పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు తమ తల్లి దండ్రులకు రహదారి నిబంధనల పై వివరించాలన్నారు. తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టులు, ధరించి ప్రయాణం చేయాలని చెప్పాలన్నారు. విద్యార్థులు పాఠశాల ప్రదేశంలోని రహదారి దాటే సమయంలో ట్రాఫిక్ నిబందనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి పాఠశాలలో రహదారి నిబందనల పై సైన్ బోర్డు వుండేలా చర్యలు తీసుకోవాలని రోడ్డు పై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని ప్రేరేపించడం గాని చేయకూడదన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపకూడదన్నారు. వాహనాలను వేగంగా నడప కూడదని విద్యార్థులు తమ తల్లి దండ్రులకు వివరించలన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడప కూడదని వివరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లి దండ్రులకు కడుపు కోత మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రహదారి నిబందనల పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమములో అసిఫాబాద్ ఏం ఈ ఓ సుబాష్ రవాణా శాఖ , విద్యా శాఖ, అధికారులు ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు , పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- పోతారం (ఎస్), బంజేరుపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**హుస్నాబాద్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)**హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) , బంజేరుపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ వడ్లను నేరుగా ఈ కేంద్రాల ద్వారా విక్రయించుకోవచ్చన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వడ్లకు క్వింటాలుకు రూ. 2389, కామన్ వెరైటీకి రూ. 2369 చెల్లించబడుతుందని, అదనంగా సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వడం రైతులకు ఎంతో లాభదాయకమని పేర్కొన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఐకెపి కొనుగోలు కేంద్రాలకు వచ్చి తమ ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. కేంద్రాలలో తూకం, చెల్లింపులు పారదర్శకంగా జరుగుతాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే అధికారులు రైతులకు సహకరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు చంద్రకళ, లతా రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలయ్య, శ్రీనివాస్ ,గ్రామ సంఘ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, రైతులు, సీసీలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

**ఆసిఫాబాద్ :(ప్రజా దర్బార్)** అసిఫాబాద్ లో గల స్థానిక గిరిజన గురుకులం పివిటిజి కళాశాల మరియు బాలుర పాఠశాల యందు ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని గురుకులం కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ దరఖాస్తులు కేవలం పీవీటి జి తెగకు సంబంధించిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది 2026-2027 విద్యా సంవత్సరంకుగాను 3వ తరగతి లో 80 ఖాళీలు 4వ తరగతి 49 ఖాళీలు 5వ తరగతి 56 ఖాళీలు 6వ తరగతి 18 ఖాళీలు 7వ తరగతి 13ఖాళీలు ఉన్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత పేర్కొన్నారు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత కుల మరియు జనన పత్రాలు ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతా పుస్తకం జిరాక్సులతో పాఠశాలలో సంప్రదించాలని కోరడం జరిగింది

# ప్రవేశ పరిక్షల ఉచిత కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలి

- కొమురం భీం జిల్లా కలెక్టర్ కె హరిత



**కాగజ్ నగర్,ఏప్రిల్:15ప్రజాదర్బార్ :** జిల్లాలో 10 వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాలిసెట్, గురుకులాల ప్రవేశ పరిక్ష కొరకు ఇస్తున్న కోచింగ్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం కాగజ్ నగర్ పట్టణంలోని డివిజన్ లో విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల విద్యా శాఖ, ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కోచింగ్ కేంద్రాన్ని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా విద్యా శాఖ అధికారి లలిత, తో కలిసి కలెక్టర్ హరిత సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల విద్యా శాఖ,ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 10 వ తరగతి పూర్తీ చేసిన విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో, ప్రభుత్వ గురుకుల కళాశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులకు ప్రవేశ పరిక్షల కొరకు శిక్షణ యివ్వడం అభినంద నియమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి శిక్షణ పొంది పాలిటెక్నిక్, ప్రభుత్వ గురుకులా కళాశాలలో సీటు పొంది తమ భవిస్యత్తును బంగారు భవిష్యత్తుగా మలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో విద్యాశాఖ అధికారులు, శిక్షకులు,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా ప్రజ పరిషత్ బాలుర పాఠశాలను జిల్లా విద్యా శాఖ అధికారి లలిత తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలలో మాడల్ పాఠశాల ఏర్పాటుకు గల సాధ్య సాద్యాలను అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమములో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి..

**- మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు.......**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....**





**మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15:( ప్రజా దర్బార్ )**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 21న మండల కేంద్రాలు,04 మున్సిపాల్టీలో నిర్వహించనున్న సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుదవారం జిల్లా కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేశారు. ముందస్తుగానే సభా వేదికలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లతో, ఇతర మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో సమావేశమై తగు సూచనలు చేయాలన్నారు. సభలు నిర్వహించే ప్రదేశాలలో తగిన నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, నూతన రేషన్ కార్డుల పంపిణీ,సన్న బియ్యం పంపిణీ, గృహలక్ష్మి, మహాలక్ష్మి, ఇందిరా మహిళా శక్తి పథకం,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సన్న వడ్ల బోనస్,ఇతర సంక్షేమ పథకాల గురించి సభలలో అవగాహన కల్పించడంతో పాటు,ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని, లబ్ధిదారులతో వారి అనుభవాలను ప్రజలకు తెలియజేసేలా చూడాలన్నారు. రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వంటి వాటికి సంబంధించి గ్రామ సభలలో వచ్చిన అర్జీలను మండల సభలకు ముందు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సభలకు ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, అందరూ భాగస్వాములు అయ్యేలా చొరవ చూపాలన్నారు. సభ ప్రారంభ సమయంలో ప్రోటోకాల్ ప్రకారం ముందుగా రాష్ట్ర గేయం, వినిపించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించేందుకు ఉద్దేశించిన అరైవ్-అలైవ్ కార్యక్రమం గురించి సభల్లో తెలియజేయాలని అన్నారు. ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సభల విజయవంతానికి అంకిత భావంతో కృషి చేయాలన్నారు. అనంతరం వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకునే విధంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సమస్యకు నిర్మూలనకు కృషి చేయాలని, నీటి ఎద్దడి ముందుగా గుర్తించిన పక్షంలో ప్రత్యామ్నాయ చర్యల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్నఎండల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలనివేసవిలో ప్రజలు ఎండల బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య రక్షణ చర్యలు పాటించాలని స్పష్టం చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ అధికంగా ఉంటుందని ప్రజలు బయటికి వెళ్లొద్దని తెలిపారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బబారిన పడే అవకశాలున్నాయని, తద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. వడదెబ్బకు గురైతే ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఎండల్లో చిన్నారులు, వయోవృద్దులతో ప్రయాణం చేయొద్దని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా, టోపితో కవరు చేసుకోవాలన్నారు. తరచుగా మంచినీళ్లు త్రాగాలని సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, ఉప్పు పంచదార కలిపిన ద్రావణం, ఓఆరెస్ తీసుకోవాలని తెలిపారు. వదులుగా ఉన్న కాటన్ దుస్తువులు ధరించాలని తెలిపారు. ఎండలు వల్ల చర్మంపై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను గమనించాలని తెలిపారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండి పోవడం,




తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని అన్నారు. నిల్వ ఉన్న ఆహారం, వేపుళ్లు, ఆరు బయట ఆహార పదార్థాలుకు దూరంగా ఉండటం మంచిదని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా షేడ్ నెట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్మికులు పనిచేస్తున్న ప్రాంతాల్లో ఎండదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి, డాక్టర్ శ్రీరామ్, డిసిహెచ్ఎస్ శివదయాల్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్, డీఎఫ్ఓ జో.జి , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, డిపిఓ యాదయ్య, ఆర్ అండ్ బి ఈ.ఈ వేణు,ఆర్.డబ్ల్యూ.ఎస్ మిషన్ భగీరథ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేతన ఒప్పందం జాప్యంపై రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కు వినతి

**బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ ఏప్రిల్ 15**14వ వేతన ఒప్పందంలో జరుగుతున్న జాప్యం మరియు పత్రమలోని ఆందోళనకర పరిస్థితులను మరియు యాజమాన్యం వారి నిర్లక్ష్య ధోరణిని వివరిస్తూ హైదరాబాదులో రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్ పమేలా సత్పతి కి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులకు ఆమోద్యయోగ్యమైన వేతన ఒప్పందాన్ని పూర్తి చేయాలని కోరిన ఐ ఎన్ టి యు సి మిత్ర పక్షాలు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 13వ వేతన ఒప్పందంలోని సమస్యలను గాలికొదిలేసి, ఇప్పుడు 14వ వేతన ఒప్పంద వేళ టిఎన్టియుసి నాయకత్వం మళ్ళీ అబద్ధపు ప్రచారాలతో మన ముందుకు వస్తోంది ఎన్నికల్లో గెలవడానికి 22 వేలు సాధిస్తామని ప్రగల్భాలు పలికి, తీరా సమయం వచ్చేసరికి కేవలం 9 వేలు అని చెప్పడం వారి చేతగానితనానికి నిదర్శనం అని తెలిపారు. ఇప్పుడు యాజమాన్యం ఒప్పుకోవడం లేదని, నష్టాల్లో ఉందని కుంటిసాకులు చెబుతూ కార్మికుల తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇంత జరుగుతున్నా యాజమాన్యం కళ్ళు మూసుకుని కూర్చోవడమే కాకుండా, వీరికి వత్తాసు పలుకుతూ 18 నెలల క్రితం టి ఎన్ టి యు సి నీ గెలిపించటానికి దొంగ జాబ్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటికీ పూర్తి చేయకుండా బదిలీ మరియు కాంట్రాక్ట్ కార్మికులను నట్టేట




ముంచుతోంది. మన కాంట్రాక్ట్ సోదరులు ఇప్పటికే సమ్మె నోటీసులు ఇచ్చి యుద్ధానికి సిద్ధమయ్యారు. ఈ అరాచకాలను ఇక భరించేది లేదు! అని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్' ని కలిసి, యాజమాన్యం మరియు ఆర్ యు నాయకుల కుమ్మక్కు రాజకీయాలను బట్టబయలు చేస్తూ ఫిర్యాదు చేశాం అని అన్నారు. వారిని గట్టిగా మందలించి, కార్మికులందరికీ తక్షణమే న్యాయం చేయాలని వారికి సమగ్రహంగా వివరించడం జరిగింది అన్నారు. దీని గురించి స్పందించిన వారు త్వరలోనే యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరికీన్యాయం జరిగే వరకు ఐ ఎన్ టి యు సి పోరాటం ఆగదుఅని మోసపూరిత నాయకులను తరిమి కొట్టి మన హక్కులను సాధించుకునేందుకు కార్మికులు ఏకం కావాలన్నారు.

# నకిలీ ఫోన్ పే తో మోసాలు ...... జనులారా జరభద్రం

**- ఇటీవల కాలంలో పలు సంఘటనలు - అబద్ధపు మెసేజ్ లు చూపించి డబ్బు కాజేస్తున్న కొందరు వ్యక్తులు - మోసపోయామని లబోదిబోమంటున్న చిరు వ్యాపారస్తులు**

**- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు**

**మిర్యాలగూడ ఏప్రిల్ 14 ప్రజా దర్బార్:**మిర్యాలగూడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో నకిలీ ఫోన్ పే యాప్ లతో ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. అమాయకులను లక్ష్యంగా చేసుకొని నకిలీ ట్రాన్సాక్షన్ స్క్రీన్షాట్లతో డబ్బులు దోచుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలకు ఫోన్ పే సక్సెస్ఫుల్ మెసేజ్ లు మాత్రమే చూపించి నమ్మే వారిని టార్గెట్ చేస్తూ పలు మోసాలకు పాల్పడుతున్నారు. ఫేక్ యాప్ ద్వారా పేమెంట్ సక్సెస్ఫుల్ స్క్రీన్ చూపించడంలి అమాయక చిన్న కారు వ్యాపారస్తులను కిరాణా షాపు యజమానులను టార్గెట్ గా చేసుకొని ఫేక్ యాప్ ద్వారా పేమెంట్ సక్సెస్ఫుల్ స్క్రీన్ చూపించి డబ్బులను కాజేస్తున్నారు. అదేవిధంగా నకిలీ ఎస్ఎంఎస్ లేదా స్క్రీన్ షాట్ వారి సెల్లులకు పంపించి నమ్మ పలుకుతున్నారు. అదేవిధంగా క్యూఆర్ కోడ్ క్యాన్ చేసినట్టు నటించి వారిని బోల్తా కొట్టించి డబ్బులు కాజేచేస్తున్న సంఘటనలు కొకలలుగా నమోదు




అవుతున్నాయి. లిలబోదిబో మంటున్న చిరు వ్యాపారులులి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తానని నమ్మబలికి డబ్బులు తీసుకున్న తర్వాత ఫేక్ ఎస్ఎంఎస్లు మరియు స్క్రీన్ షాట్ లు, సక్సెస్ ఫుల్ పేమెంట్ అయిందని రేపు యాప్ ను చూపించి వెళ్లిపోతున్నారు. వారు వెళ్ళిన తర్వాత పేమెంట్ అకౌంటు లోకి వచ్చిందా అని చూసుకుంటే ఈ అకౌంట్ ఖాళీగా ఉండడంతో మోసపోయామని అనుకొని లబోదిబోమంటున్నారని ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటు న్నారు .లిమోస గాలపట్ల వ్యాపారస్తులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.లి ఈ మధ్యకాలంలో ఫోన్ పేను అడ్డం పెట్టుకుని మోసాలకు పాల్పడేవారు ఎక్కువయ్యారు. మోసగాళ్లపట్ల వ్యాపారస్తులు ప్రజ లు అప్రమత్తంగా ఉండి ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలి. ఫేక్ ఎస్ఎంఎస్లు స్క్రీన్ షాట్లను నమ్మకూడదు. ఎవరైనా అనుమానస్పదంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులను ఆశ్రయించాలి.

# రైతులందరికీ భరోసా కల్పించడమే మా లక్ష్యం

**- రైతులు మద్దతు ధర కోసం తమ ధాన్యం ని కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలి - జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**

**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలంలోని పెద్దపహాడ్,గోపరాజు పల్లి వెంకిర్యాల,గానుగుపహాడ్ మరియు మరిగడి గ్రామాలలో ఐకెపి మరియు పీఏసీఎస్ ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ విచ్చేసి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వంలో పేదలకు,రైతులకు ,మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రైతులకు సబ్సిడీలో అనేక పనిముట్లు అందజేస్తున్నాము. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాయిచ్చర్ వచ్చే విధంగా చూసుకొని సెంటర్కు ధాన్యం తీసుకురాగలరని మనవి. రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు తోటపల్లి రాజేశ్వరి,గద్ద చంద్రశేఖం ్,శానబోయిన అనూష మహిపాల్,ఈర్ల అలేఖ్య నవీన్,కర్రె పరశురాం,



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ నామాల శ్రీనివాస్,వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు ,నాయకులు తుపాకుల రాములు ,శ్రీధర్ రెడ్డి, ఈర్ల లక్ష్మణ్, ప్రసాద్,చిరంజీవి,నాగరాజు, శ్రీకాంత్ ,శ్రీను ,కమలాకర్ ,ప్రవీణ్,రమేష్ ,వివిధ గ్రామాల రైతులు,మహిళలు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- కొనుగోలులో సమస్యలు తలెత్తితే వెంటనే నా దృష్టికి తీసుకురండి**

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**కొమురవెల్లి ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,కొనుగోలులో సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. బుధవారం కొమురవెల్లి,గౌరయపల్లి గ్రామాల్లో పర్యటించి ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ నల్లనాగుల శ్వేతతో



కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ...ఇప్పుడే కోతలు ప్రారంభమయ్యాయి, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం వల్ల స్థానిక రైతులు తమ తమవడ్లను సమీపంలోనే గిట్టుబాటు ధరకు అమ్ముకోవడం సాధ్యమవుతుందని అన్నారు .మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ,సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే రైతులకుఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ దివ్య, ఎంపీడీఓ లక్ష్మప్ప, సర్పంచ్లొ .ల్లపల్లి పద్మ,ఆంజనేయులు, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస ్,నాయకులు గిసా బిక్షపతి, సిద్దప్ప, కిష్టయ్య, కిషన్, నరేష్,కన కచారి,నాగరాజు, ఐకేపీ నిర్వాహకులు,రైతులుతదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్):** ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డోర్నకల్ మైనారిటీస్ బాలికల ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థి నూలను బుధవారంన కలెక్టరేట్ యందు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ విద్యార్థులను మెడల్ మరియు ప్రశంసా పత్రంతో సన్మానించినారు ఈ సందర్భంగా ఫలితాల సాధనకు కృషిచేసిన ప్రిన్సిపల్ దాసరి స్వప్నను మరియు అధ్యాపక బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫర్ ఉమెన్ (ఎంపీహెచ్డబ్ల్యూ) లో 1000 మార్కులకు గాను ఎస్కే హుమేరా 982, ఎస్.డి. రిజ్వానా 980 , ఎం .నవ్య 972, సమీనా పటాన్ 970 , ఎస్.కె రిజ్వానా 967 , అదేవిధంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్( ఎం ఎల్ టీ) కోర్సు యందు ఎస్.కె షరీఫా 979, ఎస్కే సుమయ్య 971 మార్కులను సాధించినారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో 500 మార్కులకు గాను మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఫర్ ఉమెన్ యందు ఎస్. కే రిజ్వానా 490, ఎస్. డి. సన 489, ఎస్కే ఆశ 484 ,జెస్సికా 483 అదేవిధంగా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు యందు




ఎస్.కె షాకీర 490, ఎస్. కే .సల్మా 490, ఎస్. డి. సభ 488 ,సాగరిక 486, ప్రసన్న 478 మార్కులతో కాలేజ్ టాపర్గా నిలిచి కలెక్టర్ ద్వారా అభినందనలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అనిల్ కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి బి. శ్రీనివాసరావు తో పాటుగా, కాలేజీ అకాడమీ కోఆర్డినేటర్ సరిత, డిప్యూటీ వార్డెన్ షహీన్, నజ్మా, ఎం.డి.ఇమాముద్దీన్ , ఏం.డి. అఖిల్లుల్ల , ఎం.ఏ .వాజిద్, ఎస్.కె రజాలి, ఎం.డి. జాఫర్, ఎస్ .డి. అహ్మద్ , ఎస్.కె మహబూబ్, ఇక్బాల్, సత్తార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై అవగాహన కార్యక్రమం

**కొండపాక, ప్రజా దర్బార్, ఏప్రిల్ 15:**కొండపాక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం ( ఎఫ్ ఎఫ్ సి ) నిధుల వినియోగంపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అబ్దుల్ హమీద్, ఐఏఎస్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ మరియు కొండపాక,ఎంపీడీఓ ,ఎంపీఓ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులను సరైన విధంగా, నిబంధనల ప్రకారం వినియోగించడం ద్వారా గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. స్థానిక సంస్థలు నిధులను పారదర్శకంగా మరియు బాధ్యతతో వినియోగించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అదేవిధంగా, గ్రామాల్లో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం మరియు ఇతర సామాజిక సమస్యలపై కూడా చర్చించడం జరిగింది. ఈ సమస్యలను నివారించడంలో సర్పంచులు మరియు ఉప సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని



సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ )లో భాగంగా గురువారం నిర్వహించనున్న మండల స్థాయి సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమం గ్రామ పంచాయతీలలో నిధుల సక్రమ వినియోగం, పారదర్శకత మరియు బాధ్యతాయుత పాలనకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - మంత్రి అడ్లూరినకిరేకల్





**ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)**రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా పోలీస్, రవాణాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా మోటార్ సైకిల్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించాలని చెప్పారు. వాహనాలపై వెనుక ఉన్నవారు సైతం హెల్మెట్లు ధరించాలని అన్నారు. పోలీసు అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి జాతీయ రహదారులు ,ఇతర రహదారులపై అతివేగంతో వెళ్లే వాహనాలను నియంత్రించేందుకు పెట్రోలింగ్ పెంచాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ రహదారి భద్రతపై దృష్టి సారించాలన్నారు.నల్గొండ జిల్లాలో అండర్ పాస్ రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని, అలాగే నకిరేకల్ లో స్థలం చూపిస్తే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనానికి నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలలో చనిపోయేవారి సంఖ్య ఎక్కువగా ఉందని, రోడ్డు ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రత్యేకించి రహదారి భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తం గా నిర్వహించడం జరుగుతున్నదని, పోలీసు, ట్రాన్స్పోర్ట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సంవత్సరానికి 800 మంది హత్యలకు గురై చనిపోతుండగా ,రోడ్డు ప్రమాదాలలో 7500 మంది చనిపోతున్నారన్నారు.నల్గొండ జిల్లాలో హత్యల కారణంగా 24 మంది చనిపోతే రోడ్ యాక్సిడెంట్లలో 325 మంది చనిపోతున్నారని,అన్ని శాఖల సమన్వయంతో వీటిని తగ్గించాల్సిన అవసరం ఉందని వాహనాలు నడిపేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని, టు వీలర్ పై వెళ్లేవారు హెల్మెట్ ,ఫోర్ వీలర్ పై వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ జాతీయ రహదారి నిడివి జిల్లాలో ఎక్కువగా ఉన్నందున రోడ్డు మీద వెళ్లేవారు తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారో లేదో అన్న ఆందోళన ఉందని , రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, అరైవ్,ఆ లైవ్ గొప్ప కార్యక్రమం అని అన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల జిల్లాలోని ప్రజలందరూ చైతన్యవంతం కావాలని, తమ నియోజకవర్గ పరిధిలో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం 2వేల మందికి హెల్మెట్లను అందజేశారు.జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ఐఏఎస్,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, డిఐజి చౌహన్, సర్వోత్తమ్ రెడ్డి, పున్న కైలాస్ నేత, మున్సిపల్ చైర్మన్ రజిత, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ ఉండబోయిన శ్రీ లక్ష్మీ సైదులు,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాట వెంకటేశం,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాడు లక్ష్మీనరసింహ, పలు గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూతురిని హత్య చేసిన కిరాతక తండ్రి

-భార్యాభర్తల మధ్య కలహాలు...
-కోపంతో రెండేళ్ల చిన్నారిపై దారుణం
-అనంతరం పోలీసులకు లొంగిపోయిన తండ్రి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ ఏప్రిల్ 15:**కన్న కూతురి పాలిట తండ్రి కాల యముడిగా మారిన దారుణమైన ఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో నివాసం ఉంటున్న నాగరాణి శ్రీరాములు దంపతులకు రెండేళ్ల కూతురు ఉంది .భార్యాభర్తలిద్దరూ మూగవారని నాగరాణి అక్క తెలిపింది.అయితే గత కొన్ని రోజులుగా దంపతుల మధ్య వివాదాలు తలెత్తుతున్నాయని బంధువులు తెలిపారు.బుధవారం నాడు మనవరాలను తీసుకెళ్లడానికి తాత హనుమాపురం రావడంతో తాతచేతుల నుంచి చిన్నారిని లాక్కొని శ్రీరాములు గ్రామ శివారులో తీసుకెళ్లి గొంతు నలిమి చంపేసి మళ్ళీ తిరిగి ఇంటికి వచ్చి పాప స్పృహ కోల్పోయిందని సైగలు చేయడంతో చెరువు సమీపంలో వెళ్లి చూడగా చిన్నారి స్పృహ తప్పిపోయి ఉండడంతో స్థానిక ఏరియా హాస్పిటల్ కి తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి ప్రాణాలు కోల్పోయిందని బంధువులు తెలిపారు.అనంతరం చిన్నారిని చంపిన కసాయి తండ్రి పోలీసుల దగ్గరకు వెళ్లి లొంగిపోయినట్లుగా తెలుస్తుంది.అత్తింటి వారి ప్రోత్బలంతోనే తండ్రి పాపను హత్య చేశాడని అతన్ని కఠినంగా శిక్షించాలని భార్య తరపు బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రికి తీర్మానం అందజేసిన సర్పంచ్ లు



**నకిరేకల్ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్)** నకిరేకల్ లో జరిగిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి నియోజకవర్గంలోని 40 గ్రామాలు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం,సీట్ బెల్టు లేకుండా కారుని నడపరాదని తీర్మానించిన పత్రాన్ని నియోజకవర్గంలోని సర్పంచులు చిట్యాల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్,బొజ్జ సుందర్, కట్ట వెంకటరెడ్డి, సర్పంచులు అందజేశారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు అందించాలి

- సమ్మర్ త్రాగునీటి సరఫరా యాక్షన్ ప్లాన్ ప్రకారం పకడ్ బందీగా చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్):** ఈ వేసవికాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అధ్యక్షతన సమ్మర్ త్రాగునీటి యాక్షన్ ప్లాన్, కనీస వేతనాల అమలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు యాక్షన్ ప్లాన్ ప్రకారం జిల్లాలోని హ్యాబిటేషన్లను హ్యాండ్ పంపులు సంపులు తదితర త్రాగునీరు అందించే సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని మిషన్ భగీరథ, ఇంట్ర, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, గ్రామపంచాయతీ, జిల్లా ప్రజా పరిషత్, మున్సిపల్ తదితర ఇంజనీరింగ్ విభాగం త్రాగునీటి సరఫరాలో సమన్వయంతో కలిసి పని చేయాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని, అవసరం అయితే వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. రేపు నిర్వహించబోయే మండల సభలో గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు వాటర్ సప్లై సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన విద్యాసంస్థలు, ఆస్పత్రులు కాలేజీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరును అందించాలని మున్సిపల్ శాఖ ఇంజనీరింగ్ మిషన్ భగీరథ సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలలో ఏవైనా తాగునీటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, స్థానిక వనరుల మేరకు త్రాగునీటిని అందించాలని, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ విభాగాలు ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ, బిసి, అంగన్వాడి,



ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, మున్సిపల్, తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బందికి ప్రభుత్వ, జిఓ, రూల్స్, సూచనల మేరకు వేతనాలు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఇంజనీర్ సురేందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఈ ఈ లు, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ అధికారులు, శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశీ రామ్ నాయక్, లేబర్ అధికారి, ఉపాధి కల్పన అధికారి రజిత, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం.....



**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక నెహ్రూ పార్క్ సమీపంలో పోలీస్ శాఖ రవాణా శాఖ సంయుక్తంగా స్కూలు విద్యార్థులతో మానవహారం నిర్మించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్ర నాయక్,ఏసిపి పందరి చేతన్ నితిన్,సీఐ సత్యనారాయణ రెడ్డి,డిటిఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్.ఐ చెన్నకేశవులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# కేజీబీవీ బాలికల రాష్ట్రస్థాయి మార్కులతో ఘన విజయం పై అభినందించి సన్మానించిన జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్)** నాగర్ కర్నూల్ జిల్లాలోఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాలల విద్యార్థినులు అత్యుత్తమ మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ విద్యార్థినిలను బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో అభినందించి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.పట్టుదల, క్రమశిక్షణ, మరియు లక్ష్యసాధనపై దృష్టి పెడితే గ్రామీణ ప్రాంతాల బాలికలు కూడా అద్భుత విజయాలు సాధించగలరని ఈ ఫలితాలు నిరూపించాయి అని కలెక్టర్ అన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసిస్తూ వైద్య, ఇంజినీరింగ్, వైద్య రంగాల్లో మరింత ఉన్నతస్థానాలుసాధించాలనివిద్యార్థినులకు కలెక్టర్ సూచించారు .ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో బైపీసీ ఎంపీసీ మరియు ఎం.పి.హెచ్.డబ్ల్యూ విభాగాల్లో చదువుతున్న విద్యార్థినులు అత్యధిక శాతంలో ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాకుండా, రాష్ట్ర స్థాయి ర్యాంకులకు సమానంగా నిలిచే



మార్కులు సాధించడం అభినందనీయం, గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఈ బాలికలు అన్ని అడ్డంకులను అధిగమించి సాధించిన ఈ విజయాలు విద్యా వర్గాల్లో ప్రశంసలు పొందుతున్నారని, కష్టపడి చదవడం, గురువుల నిరంతర మార్గదర్శకత్వం, మరియు కేజీబీవీ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య ఈ ఫలితాలకు ప్రధాన కారణమని అదేవిధంగా, ఈ విజయాల వెనుక ఉన్న ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, తల్లిదండ్రుల సహకారాన్ని కూడా కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థినుల అభివృద్ధికి వారు చూపుతున్న కృషిఅభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలల్లో ఇదే తరహా ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.ఈ విజయోత్సా హంలో భాగంగా విద్యార్థినిలు సంబరాలు నిర్వహించగా, విద్యార్థినులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ కష్టానికి ఫలితం దక్కిందని, భవిష్యత్తులో మరింత కృషి చేసి ఉన్నత లక్ష్యాలను సాధిస్తామని బాలికల ఈ సందర్భంగా తెలిపారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి చెరో పది వేలు వితరణ చేసిన గాంధీపురం వాసులు...



**కారేపల్లి,ప్రజాదర్బార్ ఎప్రిల్** 5 సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి బుధవారం 20 వేల రూపాయలు వితరణ చేశారు. గాంధీపురం గ్రామానికి చెందిన కాపా చంద్రం దంపతులు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి సింగు వెంకటేశ్వర్లు – సరళ దేవి దంపతులు చెరో పది వేలు వితరణ చేశారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం





**చింతలపాలెం ప్రజాదర్బార్**చింతలపాలెం మండల కేంద్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ తిరుమల ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం కనుల పండగగా అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వివాహ కార్యక్రమంలో పాల్గొని దేవాలయం విశిష్టత నేటికీ 14 సంవత్సరాల పూర్తి చేసుకోవడం జరిగిందని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు, పీటల మీద కూర్చున్న దంపతులకు శుభం కలుగుతుందని లోకం సుభిక్షంగా ఉండాలని కళ్యాణ విశిష్టత గురించి వివరించడం జరిగింది. కార్యక్రమం అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. కార్యక్రమంలో చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, యరబోలు మోహనరెడ్డి, వీరంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, యర్రం శంబిరెడ్డి, కాకునూరి రామిరెడ్డి, గోనె అంకయ్య, వీరంరెడ్డి నరేందర్ రెడ్డి, ఉస్తెల సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దొంగల అంకరాజు, వీరంరెడ్డి వీరారెడ్డి, చుట్టాకుల కొండ, మహిళల, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధోబీఘాట్‌లో బోర్‌వెల్ మరమ్మత్తు పూర్తి



**అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్):** అల్వాల్ ధోబీఘాట్‌లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బోర్‌వెల్ మరమ్మత్తు సమస్య పరిష్కారమైందని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరంతర ప్రయత్నాలు, సంబంధిత అధికారులతో చేసిన ఫాలోఅప్ ఫలితంగా బుధవారం మరమ్మత్తు పనులు పూర్తవడంతో నీటి సరఫరా పునరుద్ధరించబడిందన్నారు. దీంతో స్థానిక ప్రజలకు ఉపశమనం లభించగా, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను వారు అభినంది ంచారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ చందు, వెంకటేష్, శ్రీను, లలిత, రాము, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత ఆరోగ్య శిబిరం



**ధరూర్, మార్చి 25 (ప్రజా దర్బార్)**జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలంలో ఓ ఎం ఐ ఎఫ్ (ఆపరేషన్ మెరిసే ఇండియా ఫౌండేషన్) ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ వి.అనురాధ అధ్యక్షతన రాష్ట్ర కోఆర్డినేటర్లు శామ్సన్,జిల్లా కోఆర్డినేటర్ నారాయ ణతో కలసి ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా డాక్టర్ పృథ్వీరాజ్ రోగులకు ఆరోగ్యం పై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం రోగులకు బిపి, బరువు, షుగర్ టెస్ట్ నిర్వహించి వాళ్లకు కావాల్సిన టాబ్లెట్లు టానిక్ లు. ఉచితంగా అందించడం జరిగింది. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టిక ఆహారం, ఆకుకూరలు, తీసుకోవాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని వేసవి కాలంలో ఎక్కువగా నీరు తీసుకోవాలని అన్నారు. ,వృద్ధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జైనథ్ లో విషాదం...


- రోడ్డు ప్రమాదంలో తండ్రి,కూతురు మృతి...



**ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 15:**ఆదిలాబాద్ జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలో విషాదం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గొడుగుల కిరణ్ అనారోగ్యంతో బాధపడుతున్న తన కూతురీనీ చికిత్స కోసం మహారాష్ట్రలోని యవత్ మాల్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే మంగళవారం రాత్రి వారు కారులో జైనథ్ కు తిరిగి వస్తుండగా ఓ లారీ వారి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిరణ్, అతని కూతురు అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తండ్రి, కూతురు మృతి చెందడంతో జైనథ్ మండల కేంద్రంలో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి.

# అల్వాల్ మీసేవ కేంద్రంలో ఏసీబీ సోదాలు

**అల్వాల్, ఏప్రిల్ 15 (ప్రజాదర్బార్) :** అల్వాల్ మీసేవా కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పౌర సేవల పత్రాల జారీకి దళారుల ద్వారా మీసేవా సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. మీసేవా కేంద్ర సిబ్బంది, జీహెచ్ఎంసీ మరియు రెవెన్యూ విభాగ అధికారులతో ఉన్న సంబంధాలపై కూడా ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారని సంచారం.



# రహదారి భద్రత - జీవన భద్రత

### - 'అరైవ్ -- అలైవ్'తో విద్యార్థుల చైతన్య యాత్ర






**కొత్తగూడెం, ఏప్రిల్ 15/ ప్రజా దర్బార్:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా బుధవారం రామవరం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో "అరైవ్ -- అలైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి నిబంధనలపై అవగాహన కల్పించే లక్ష్యంతో పట్టణ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు."రహదారుల భద్రత – మన అందరి బాధ్యత" అనే నినాదంతో విద్యార్థులు భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రహదారి నియమాలను ప్రతిబింబించే ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారు. కేవలం ప్రయాణం ముఖ్యం కాదు, గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవడమే అసలైన విజయం అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ డి ప్రతాప్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కీలక సూచనలు చేశారు. ఆయన బాల్యమే పునాది చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవర్చుకుంటే, రేపటి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదుగుతారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కారు ప్రయాణంలో సీట్‌బెల్ట్ ప్రాణ రక్షణ కవచాలని, వీటి ప్రాముఖ్యతను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, బంధువులకు వివరించాలి. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్దే రోడ్డు దాటడం వంటి ప్రాథమిక సూత్రాలను విస్మరించకూడదు. అతివేగం, అజాగ్రత్త వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆ విషాదాలను నివారించడంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు.రహదారి భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఈ కార్యక్రమం స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పోలీసు సిబ్బంది సమన్వయంతో నిర్వహించిన ఈ 'అరైవ్ -- అలైవ్' కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు నాంది పలికింది.

# అంబేద్కర్ అందరివాడు. విద్య ద్వారానే సామాజిక అంతరాలు తొలగుతాయి



**మిరుదొడ్డి, ఏప్రిల్ 15( ప్రజా దర్బార్ ):**సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందే గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. గ్రామంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముస్తాజ్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పెద్దిరాజు అడ్వకేట్లు రవిబాబు, యాదగిరి బుర్ర సతీష్, అఖిల్ హాజరయ్యారు, ఉస్తాన్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్ మాట్లాడుతూ, అంబేద్కర్ అందరివాడు. విద్య ద్వారానే సామాజిక అంతరాలు తొలగుతాయి. అణగరిన వర్గాల ప్రజల కోసం భారతదేశంలో, మహిళలకు హక్కులు, ఓటు హక్కు సమానత్వం, బాలికల విద్య అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన కుటుంబమే ప్రాణత్యాగం చేసి భారతదేశానికి ఒక గర్వకారమైన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడని అన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అంబేద్కర్, సావిత్రిబాయి పూలే ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు బాలికల నృత్యాలు చూపులను ఆకట్టుకునే విధంగా ప్రతి ఒక్కరిని ఆలోచించే విధంగా, డాన్సులు చేయడం ప్రతి ఒక్కరిని ఆనందపరిచాయి. అనంతరం వారికి మేమెంటోలు శాలువలు తో సన్మానం చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఇలాంటి మరెన్నో సామాజిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి యాదగిరి, అంబేద్కర్ జయంతో కమిటీ సభ్యులు అందే ప్రవీణ్, జక్కుల రాజయ్య,తుడుం శివలింగం, తరుణ్ సంతోష్ మహేష్, ఉప సర్పంచ్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

### - ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాదర్బార్ ప్రతినిధి/జనగామ:**జిల్లాలో ఇసుక,గ్రావెల్ తరలింపు ప్రక్రియపై డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మైనింగ్, రవాణా, ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖల అధికారులతో బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక,గ్రావెల్ రవాణాకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు.కమర్షియల్ (వాణిజ్య), నాన్-కమర్షియల్ (వ్యక్తిగత) అవసరాల కోసం ఇసుక వినియోగంలో కూడా నిర్దిష్ట మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు.ఇసుక రీచ్‌ల వద్ద పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ,అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు.అక్రమ ఇసుక తవ్వకాలు,రవాణా నిరోధానికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్ని శాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌ల ద్వారానే ఇసుకను తరలించాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి,ఏడీ మైన్స్ విజయ్ కుమార్,ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, నీటి పారుదల శాఖ అధికారి ప్రవీణ్,ఇతర సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు నిందితులకు యావజ్జీవ..కారాగార శిక్ష



**దుబ్బాక, ఏప్రిల్ 15(ప్రజాదర్బార్)**దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో జరిగిన ఒక హత్య కేసులో నిందితులకు సిద్దిపేట జిల్లా ప్రధాన సెషన్స్ కోర్టు బుధవారం కఠిన శిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. నేరం నిరూపితమైన నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి సాయి రామదేవి నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి రూ. 6,000/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో జరిగిన ఘర్షణలో హత్యకు సంబంధించి కేసు నమోదైంది. ఈ కేసులో సుదీర్ఘ విచారణ అనంతరం, నిందితులు చట్టవిరుద్ధంగా గుంపుగా చేరి హత్యకు పాల్పడినట్లు నిర్ధారణ అయ్యింది. నిందుతుల వివరాలు కడవేర్గు శ్రీనివాస్, తండ్రి ఉప్పలయ్య, వయస్సు 45 బీడీ కార్మికుడు దుబ్బాక, సూరం బాలరాజు తండ్రి నాగయ్య, డ్రైవర్, దుబ్బాక, కడవేర్గు మల్లేశం తండ్రి ఉప్పలయ్య, వయస్సు 48 హోటల్ వ్యాపారం, దుబ్బాక, కడవేర్గు సుజాత భర్త శ్రీనివాస్, వయస్సు 35 కూలీ, దుబ్బాక ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కె. జీవన్ రెడ్డి, వెంకట లింగం బలమైన సాక్ష్యాధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు. కేసు దర్యాప్తు అధికారి దబ్బాక సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆర్. నిరంజన్ శాస్త్రీయ ఆధారాలను సేకరించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేశారు. ప్రస్తుత దుబ్బాక సి.ఐ టి. రాజేష్ సి.డి.ఓ కె. అంజి రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ రెడ్డి కేసు ఫాలోఅప్‌లో కీలక పాత్ర పోషించారు. బాధితులకు న్యాయం చేకూర్చేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని న్యాయ వాదులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో సీపీఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ దుర్మరణం..

### - సంతాపం తెలిపిన వివిధ పార్టీల నాయకులు..



**తల్లాడ ఏప్రిల్ 15 ప్రజా దర్బార్** సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్ (48) బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. తల్లాడలోని తన ఇంటి వద్ద నుండి మామిడితోట పనుల నిమిత్తం నరసింహారావుపేట ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఆ గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఆగి ఉన్న ఆయనను వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కొద్ది దూరంలో పడిపోవడంతో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్, తాటి వెంకటేశ్వరావు, దండు అదినారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఎబు, యామల గోపాలరావు, తమ్మిసెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు ఆయన పార్ధీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, షేక్ ఈసు చల్ల నాగులు సరికొండ శ్రీనివాసరాజు గుంటుపల్లి వెంకటయ్య రాయల నరసింహారావు తమ్మిశెట్టి నరసింహారావు, గోపాల్ రెడ్డి, అనుమోలు సర్వేశ్వరరావు, నరసింహారా వు తదితరులు నివాళులు అర్పించారు. తొలుత తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీతో కన్నీటి వీడ్కోలు పలికారు. జిల్లాలోని వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు. ప్రైవేట్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ సభ్యుడుగా ఉండటంతో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

# ఎండ తీవ్రత దృశ్య ఉపాది కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్: హరిత



**ఆసిఫాబాద్ :(ప్రజాదర్బార్)ఏప్రిల్ :15** 2026 జిల్లాలోని జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకంలో పని చేసె కూలీలు పని ప్రదేశం లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం ఆసిఫాబాద్ మండలంలోని ఎల్లారం గ్రామ పంచాయతి పరిదిలోని కంచర్ గూడా గ్రామములో నిర్వహిస్తున్న ఉపాది హామీ పని ప్రదేశాన్ని జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి దత్తారావు తో కలిసి కలెక్టర్ హరిత సందర్శించి ఉపాది హామీ కూలీలకు అంబలి, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాది హామీ పథకంలో పని చేసే కూలీలు ఎండ తీవ్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తలకు తప్పని సరిగా వేడి గాలులు చెవులలో రాకుండా రుమాలు తలకు చుట్టుకోవాలన్నారు. పని ప్రదేశంలో త్రాగు నీరు, నీడ, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లు అందుబాటులో వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి పనిని త్వరగా పూర్తి చేసి ఇంటికి చేరుకోవలన్నారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల సమయములో బయటకు వెళ్ళకూడదన్నారు. వేడి గాలుల పట్ల రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమములో ఈ జి ఎస్ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### - టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రవికుమార్




**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఏప్రిల్15.**రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా డిఎన్జీవో జిల్లా అధ్యక్షులు బూరుగు రవికుమార్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి లో జయశంకర్ జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 నెలలుగా పెండింగ్లో ఉన్న టిఆర్ఎస్ కమిటీ రిపోర్టుని ప్రభుత్వము వెంటనే తెప్పించుకొని జూలై సెకండ్ నుండి ఉద్యోగుల కొత్త పిఆర్సిపి 51% ప్రకటించాలని అన్నారు అలాగే ఉద్యోగులకు దాచుకున్న డబ్బులు మెడికల్ బిల్స్ మొదలగునవి వెంటనే ఉద్యోగులకు విడుదల చేయాలి నెల నెల 750 కోట్లు కాకుండా 1500 కోట్లు ఒకేసారి విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దశరథ రామారావు, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు షఫీ సర్కారు, అసోసియేట్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కోశాధికారి అన్వర్, వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, మురళీధర్ రెడ్డి, శ్రీదేవి, జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్, భార్గవ్, మజీద్, ఆర్గనైజ్ సెక్రెటరీ సుధాకర్, రేణుక, విజయబాబు, రెహానా, రవీందర్ రెడ్డి, వెంకటేష్, జన కుమార్, రణధీర్, గణేష్, రాణి, ప్రతాప్, రాజ కుమార్, దేవేందర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి

### -సీపీ డా.ఎం.రమేష్, డీసీపీ జే.రంజన్ రతన్ కుమార్ సూచన



**హైదరాబాద్, ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్) :** విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు, డ్రగ్‌ల దుష్ప్రభావాలపై జాగ్రత్తలు కల్పించేందుకు కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్‌లో అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, ట్రాన్స్‌పోర్ట్ శాఖ అధికారులు పాల్గొని విద్యార్థులతో మమేకమై సురక్షిత రోడ్డు వినియోగంపై సూచనలు అందించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం.రమేష్ మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించి రోడ్లపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల కలిగే భావోద్వేగ, సామాజిక ప్రభావాలను వివరించారు. కేఎల్హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ డా.ఆనంద్ బెతపూడి, కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్.కొనేరూ లక్ష్మణ్ హవీష్ లు మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్ లో విద్యార్థుల్లో రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై మరింత అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టీఏ కొండాపూర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యారు.

## కుబీర్ జెడ్పీ విద్యార్థులకు అర్తైవ్ అల్తైవ్ పై అవగాహన కార్యక్రమం

**కుబీర్,ఏప్రిల్ 15 (ప్రజా దర్బార్)** నిర్మల్ జిల్లా కుబీర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం నాడు కుబీర్ ఎస్సై శ్రీనివాస్ పోలీస్ సిబ్బందితో కలిసి విద్యార్థిని విద్యార్థులకు అర్తైవ్ అల్తైవ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . కుబీర్ ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ... వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, వాహనాలు అతి వేగంగా నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలివాన బీభత్సం.. కూలిన బీఎస్ఎన్ఎల్ టవర్

**కుల్కచర్ల,ఏప్రిల్15(ప్రజాదర్బార్ )** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలో మంగళవారం రాత్రి కురిసిన గాలివాన బీభత్సానికి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ టవర్ కూలిపోయిన ఘటన కలకలం రేపింది. బలమైన ఈదురు గాలులతో టవర్ ఒక్కసారిగా నేలకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. టవర్ కూలిన సమయంలో సమీపంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే టవర్ కూలిపోవడంతో పరిసర ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.




Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com